మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

బుధవారం 25 సెప్టెంబరు 2024 పేజీలు 8

## అబద్ధాలు - మోసాలతో..

# కాంగ్రెస్ అధికారం

- తెలంగాణలో ఆరు గ్యారంటీల వైఫల్యం
- కేంద్ర సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలి
- ప్రపంచంలోనే బిజెపి అతి పెద్ద సభ్యత్వం
- పార్లమెంటు సభ్యురాలు డీకే. అరుణ



**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అబద్దాలతో, మోసాలతో అధికారం లోకి వచ్చిందని మహబూబ్‌నగర్ పార్లమెంటు సభ్యురాలు డీకే. అరుణ ఆరోపించారు. సోమవారం అమరచింత మున్సిపాలిటీ లోని బిజెపి జెండా కట్ట దగ్గర బిజెపి పట్టణ అధ్యక్షుడు క్యామ భాస్కర్ అధ్యక్షతన జరిగిన బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి డీకే అరుణ హాజరయ్యారు. ఈ సందర్భంగా అరుణ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలను ఇచ్చి పూర్తిగా విస్మరించారని విమర్శిం చారు. ఎన్నికల్లో ప్రజలకు ఆరు గ్యారెంటీలను తప్పకుండా అమలు చేస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆ హామీలను నెరవేర్చకుండా అబద్దాలతో ప్రజల్ని మోసం చేస్తున్నారని ఆమె కాంగ్రెస్పై ధ్వజమెత్తారు. రైతులకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలు చెప్పి రైతులను నట్టేట ముంచారని అరుణ ఆందోళన చెందారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ ఇప్పటివరకు సక్రమంగా ఎందుకు జరగలేదని ప్రభుత్వాన్ని ఈమె ప్రశ్నించారు. రైతులకు రైతు భరోసా విషయంలో ప్రభుత్వం ఏమాత్రం స్పందించడం లేదని అరుణ ఆందోళన చెందారు. రైతు భరోసా, మహిళలకు 2500 రూపాయలు, ఆసరా పింఛన్లు పెంపు అమలు చేయడంలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం చెందిందని అన్నారు. ప్రజా సమస్యలను పట్టించుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వంకు ఏ మాత్రం చిత్తశుద్ధి లేదని విమర్శించారు. భారతదేశాన్ని ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు తెచ్చేటట్లు ప్రధానమంత్రి నరేంద్ర మోది తీవ్రంగా కృషిచేసి దేశాన్ని అభివృద్ధి దిశలో ఉంచేటట్లు చేశారని ఈమె పేర్కొన్నారు. ప్రపంచం అంతా భారత దేశ వైపే చూస్తోందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి రైతులను, నిరుపేదలను ఆర్థికంగా, వ్యాపార రంగంగా అభివృద్ధి చేయుటకు కేంద్ర ప్రభుత్వం కృషి చేసిందని అరుణ అన్నారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ప్రజా సంక్షేమ పథకాలు అన్నిటిని ప్రజల్లోకి తీసుకువెళ్లి విరివిగా సభ్యత్వ నమోదు ను పెంచి ఇవ్వాలని బూతు స్థాయి కార్యకర్తలకు, బిజెపి నాయకులకు డీకే అరుణ కోరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బంగ్లా లక్ష్మీకాంతరెడ్డి, కొండయ్య, జిల్లా బిజెపి ఎన్నికల సభ్యత్వ కన్వీనర్ అశోక్ కుమార్, బిజెపి నాయకులు మేర్వరాజు, నరాల నారాయణ, హరీష్, దుబాయ్ వెంకటేశ్వర్ రెడ్డి, పారుపల్లి సురేష్, విజయ్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, అనిల్, సిద్దు రాములు పాల్గొన్నారు.

# అడ్డాకులలో అక్రమ బియ్యం దందా..?

- ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా నుండి అక్రమ రవాణా
- తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ కు ఏపీ బియ్యం సరఫరా
- చోద్యం చూస్తున్న సివిల్ సప్లై ఎన్ఫోర్స్మెంట్ సిబ్బంది!





**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** మహబూబ్ నగర్ జిల్లా పరిధిలోని అడ్డాకుల గ్రామ శివారులోని ఒక రైస్ మిల్లులో అక్రమ బియ్యం దందా యదేచ్ఛగా కొనసాగుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. నిబంధనలకు విరుద్ధంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు జిల్లా రామకృష్ణాపురం శివారులోని ఒక రైస్ మిల్లు నుండి నేరుగా అడ్డాకుల పరిధిలోని మహాలక్ష్మి రైస్ మిల్లుకు బియ్యాన్ని తరలిస్తున్నారు.. 2023 - 24 సంవత్సరానికి గాను తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్ మహబూబ్నగర్ జిల్లా సివిల్ సప్లై అధికారులు మహాలక్ష్మి రైస్ మిల్లుకు 14 వరి ధాన్యాన్ని కేటాయించారు.. ఇప్పటివరకు ఎఫ్‌సిఐ. మరియు సివిల్ సప్లై కార్పొరేషన్లకు పది ఏసీకేల బియ్యాన్ని ఇచ్చినట్లు తెలుస్తుంది ఇంకా నాలుగు ఎసికెల బియ్యాన్ని సివిల్ సప్లై కార్పొరేషన్కు ఇవ్వాల్సి ఉన్నది.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం చిత్తూరు నుండి నాణ్యతలేని బియ్యాన్ని తీసుకువచ్చి తెలంగాణ సివిల్ సప్లై కార్పొరేషన్కు ఇచ్చి చేతులు దులుపుకునేందుకు రైస్ మిల్లర్ ప్రయత్నిస్తున్నట్లు తెలుస్తుంది.. లెక్కల ప్రకారం మహాలక్ష్మి రైస్ మిల్లుకు కేటాయించిన 4 వేల బస్తాల వరి ధాన్యం ఇంకా మిగిలి ఉండాలి కానీ ఆ దాన్యం గోదాంలో ఉన్నట్లు రైస్ మిల్లు యజమానులు చెబుతున్నప్పటికీ అక్కడ ఉందా లేదా అని విషయం తెలియాల్సి ఉంది.. నిబంధనల ప్రకారం సీఎంఆర్ అనుమతులు ఉన్న రైస్ మిల్లులకు ఇతర ప్రాంతాలు.. బయట నుండి బియ్యాన్ని తీసుకురావద్దు అనే నిబంధనలు ఉన్నాయి.. కానీ ఇక్కడ నిబంధనలు ఏవి కూడా పాటించడం లేదని ఆరోపణలు వినిపిస్తున్నాయి.. సివిల్ సప్లై శాఖలో ఎన్ఫోర్స్మెంట్ విభాగంలో పనిచేస్తున్న అధికారులు ఈ రైస్ మిల్లు ను కనీసం తనిఖీ చేయడం లేదని విమర్శలు ఉన్నాయి.. వనపర్తి పట్టణానికి చెందిన కొంతమంది అక్కడి రైస్ మిల్లర్లు జాతీయ రహదారి కి ఆనుకుని ఉన్న ఈ రైస్ మిల్లు లో పార్టనర్ షిప్ పెట్టుకుని రేషన్ దందాను నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి ఇదే విషయమై మిల్లు నిర్వాహకులు కొండన్న మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన వరి ధాన్యంలో నూక శాతం ఎక్కువ గా ఉండటం వల్ల చిత్తూరు నుండి తీసుకు వస్తున్నామని గతంలో వనపర్తికి చెందిన కొందరు ఈ మిల్లులో పార్ట్నర్ లుగా ఉండేవారని తెలిపారు.

# అంతా మా ఇష్టం అనుమతులు తీసుకోమ్..!

- వెంచర్లు చేస్తాం డబల్ రిజిస్ట్రేషన్ లతో డబ్బులు దండుకుంటాం.!
- కౌన్సిలర్ భర్త చేస్తున్న మోసాలకు బలైపోతున్న ప్రజలు.!
- రిజిస్ట్రేషన్లు కాక నానా ఇబ్బందులు పడుతున్న వైనం.!
- అధికారుల ఆదేశాలను బెఖాతార్ చేస్తున్న ఆ నేత.!
- గుట్టుచప్పుడు కాకుండా తొలగించిన ప్లాట్ల రాళ్లను మళ్లీ పాతిన వైనం.!
- ఓ నేత అండదండలు మెండుగా ఉన్నాయని ఆరోపణలు



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి పట్టణంలోని కుర్మిద్ద రోడ్డులో గల సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ సమీపంలో ఉన్న సర్వే నెంబర్ 746/ఈ/1లో బిఆర్ఎస్ నేత, కౌన్సిలర్ భర్త నాలుగు ఎకరాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్ లో గత మూడు నెలల క్రితం మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి అనుమతులు లేవని నిర్ధారించి వెంచర్ లో ఉన్న ప్లాట్ల రాళ్లను తొలగించిన విషయం విధితమే. కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి ఇక్కడి నుండి బదిలీపై వెళ్లడంతో కొత్త కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారి వచ్చేలోపు ఇదే అదునుగా భావించిన సదరు నేత అధికారుల ఆదేశాలను బేఖాతార్ చేస్తూ గుట్టుచప్పుడు కాకుండా తొలగించిన ప్లాట్ల రాళ్లను మళ్లీ పాతి హా"అనిపించారు, సదరు నేత కల్వకుర్తి మున్సిపాలిటీ, చుట్టుపక్కల ప్రాంతాల్లో ఎక్కడ వెంచర్లు ఏర్పాటు చేసిన అనుమతులు తీసుకోకుండా ఏర్పాటు చేయడం, డబల్ రిజిస్ట్రేషన్ లతో ప్రజలను మోసం చేయడం సదరు నేతకి వెన్నతో పెట్టిన విద్య అని చెప్పవచ్చు, గత ప్రభుత్వంలో అధికారులు, కొందరి రాజకీయ నాయకుల అండదండలతో ఆడిందే ఆట పాడిందే పాటగా చెప్పవచ్చు, అడ్డు అదుపు లేకుండా ఎంతోమంది పేద ప్రజలకు డబల్ రిజిస్ట్రేషన్లు చేస్తూ కోట్లు దండుకున్నారు, అక్రమ వెంచర్లలో ఏర్పాటు చేసిన ప్లాట్లను కొనుగోలు చేసిన అమాయక ప్రజలు రిజిస్ట్రేషన్లు కాక నానా ఇబ్బందులు పడుతున్న విషయం అందరికీ తెలిసిందే, సదరు నేతకి ఓ నేత అండదండలు మెండుగా ఉన్నాయనే ఆరోపణలు బలంగా ఉన్నాయి, అధికారులు మాత్రం ఆ నేత చేస్తున్న అక్రమాలను కట్టడి చేయడంలో విఫలమయ్యారని చెప్పవచ్చు, సదరు నేత చేస్తున్న మోసాలకు ఎంతోమంది పేద ప్రజలు మోసపోయి రోడ్డున పడ్డారని ఆరోపణలు ఉన్నాయి, అదేవిధంగా కొత్తగా వచ్చిన కమిషనర్ మహమ్మద్ షేక్, టౌన్ ప్లానింగ్ అధికారి వికాస్ అక్రమ వెంచర్లపై చర్యలకు మూడు అడుగుల ముందుకు ఆరడుగుల వెనక్కు అన్న

మిగతా 2లో

**చర్యలు తీసుకుంటాం.....**



అక్రమ వెంచర్లపై చర్యలు తీసుకుంటాం, సర్వేనెంబర్ 746/ఈ/ 1 వెంచర్ తమ దృష్టికి వచ్చిందని టౌన్ ప్లానింగ్ అధికారితో పూర్తి నివేదిక తీసుకొని వెంచర్ లో ఫాతిన ప్లాట్ల రాళ్లను మళ్లీ తొలగిస్తాం, తొలగించిన ప్లాట్ల రాళ్లను మళ్లీ పాతితే కఠిన చర్యలు తీసుకుంటాం, అక్రమ వెంచర్లకు తావు లేకుండా చూస్తా, అక్రమ వెంచర్లలో ప్లాట్లు కొనుగోలు చేసి ప్రజలు మోసపోవద్దు.

**- కమిషనర్ మహమ్మద్ షేక్**

# వందకోట్లతో అభివృద్ధి

- ఇప్పటికే మంజూరైన ఇండోర్ స్టేడియం
- ఆర్అండ్ బి, పీఆర్ విభాగాల నుంచి మరిన్ని నిధులు
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్ రెడ్డి



**ఊర్కొండ మేజర్ న్యూస్:** ఊర్కొండ మండలంలో వంద కోట్లతో వివిధ అభివృద్ధి పనులను చేపట్టనున్నామని జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుధ్ రెడ్డి వెల్లడించారు. ఊర్కొండకు ఇప్పటికే ఇండోర్ స్టేడియం మంజూరు కాగా ఆర్ అండ్ బి, పంచాయితీ రాజ్ తదితర విభాగాల నుంచి దాదాపు వంద కోట్లు మంజూరు కానున్నాయని పేర్కొన్నారు, ఊర్కొండను ఇతర మండలాలతో సమానంగా అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. ఊర్కొండ మండలం ఇప్పలపాడ్ గ్రామంలో మంగళవారం ఆయన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు బూట్లల పంపిణీని ప్రారంభించి అనంతరం ఏర్పాటైన సభలో ప్రసంగించారు, గత పదేళ్ల బీఆర్ఎస్ పరిపాలనలో ఊర్కొండ నిర్లక్ష్యానికి గురై అభివృద్ధికి నోచుకోలేకపోయిందని అనిరుధ్ రెడ్డి చెప్పారు, ఈ మండల అభివృద్ధికి తాను ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తానని, అవసరమైన నిధులను తీసుకొచ్చి ఊర్కొండ మండలాన్ని జడ్చర్ల నియోజకవర్గంలోని ఇతర మండలాలతో సమానంగా అభివృద్ధి చేస్తానని పేర్కొన్నారు. జకినాలపల్లి లో చెరువు నిర్మాణం చేయాలని ప్రజలు కోరగా తాను చెరువు నిర్మాణాన్ని, నిధులను మంజూరు చేయించానని, ప్రస్తుతం దీనికి సంబంధించి టెండర్ల ప్రక్రియ కొనసాగుతోందని తెలిపారు. పంచాయితీ రాజ్ శాఖ ద్వారా రూ.5 కోట్ల నిధులు కూడా మంజూరయ్యాయని అన్నారు. ఊర్కొండ కు ప్రస్తుతం ఇండోర్ స్టేడియం కూడా మంజూరైయిందని వెల్లడించారు.ఇది కాకుండా మండలంలోని రోడ్ల నిర్మాణాల కోసం ఆర్ అండ్ బి ద్వారా రూ.60 కోట్ల నిధుల కోసం ప్రతిపాదనలు సమర్పించామని, ఈ నిధులు మార్చి నెల నాటికి మంజూరు

మిగతా 2లో

## అంతా మా ఇష్టం అనుమతులు తీసుకోమ్..!

(మొదటిపేజీ తరువాయి)

చందంగా వ్యవహార శైలి ఉందని పట్టణ ప్రజలు బహిరంగంగానే పేర్కొంటున్నారు, కొత్తగా వచ్చిన మున్సిపల్ అధికారులపై ప్రజలు పెట్టుకున్న ఆశలు నెరవేరుస్తారా లేక నిరాశ పరుస్తారా అనే దానిపై కల్వకుర్తిలో జోరుగా చర్చ జరుగుతుంది, ఇప్పటికైనా అక్రమాలకు తావు ఇవ్వకుండా అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన వెంచర్లపై ఉక్కు పాదం మోపాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.

## వందకోట్లతో అభివృద్ధి

(మొదటిపేజీ తరువాయి)

అవుతాయని చెప్పారు. అలాగేఊర్కొండలో ఎమ్మార్వో, ఎంపీడీఓ కార్యాలయాలకు భవనాలు లేవని ప్రస్తావించారు. వీటి కోసం రూ.16 కోట్లతో ఇంటి గ్రెటెడ్ భవన నిర్మాణాన్ని ప్రతిపాదించామన్నారు. ఇంటిగ్రెటెడ్ భవన నిర్మాణం మంజూరుకాకపోయిని ఈ రెండు కార్యాలయాలకు వేర్వేరుగా భవనాల నిర్మాణానికి రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు అవుతాయని వివరించారు. అయితే సరైన మౌలిక సదుపాయాలు లేకపోవడమే ప్రభుత్వ పాఠశాలలకు శాపంగా మారిందన్నారు, తాను జడ్చర్ల నియోజకవర్గం లోని అన్ని ప్రభుత్వ పాఠశాలలకు ఏ అవసరాలు ఉన్నాయో తెలపాలని కోరానని, అన్ని పాఠశాలల్లో మౌలిక సదుపాయల అభివృద్ధికి రూ.18 కోట్ల వరకూ అవసరమౌతాయని ప్రాథమికంగా అంచనా వేయడం జరిగిందని అనిరుధ్ రెడ్డి తెలిపారు. ఈ నిధులను తాను ప్రభుత్వం నుంచి తీసుకొస్తానని, మరికొంత నిధులను పరిశ్రమలకు సంబంధించిన సీఎస్ఆర్ ద్వారా తీసుకొస్తానన్నారు, అవసరమైతే తాను సొంత నిధులను కూడా ఇస్తానని హామీ ఇచ్చారు. ఇప్పపాడ్, జకినాలపల్లి, బొమ్మరాజుపల్లి, జగబోయిన్‌పల్లి, రాంరెడ్డిపల్లి, ముచ్చర్లపల్లి, ఊర్కొండ, ఊర్కొండ పేట్, రాచాలపల్లి, మాధారం, గుడిగానిపల్లి, రేవల్లి, తిమ్మన్నపల్లి గ్రామాల్లో అనిరుధ్ రెడ్డి ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు షూలను పంపిణీ చేశారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షులు వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పార్టీ మండల వర్కింగ్ ప్రెసిడెంట్ ధ్యాప నిఖిల్ రెడ్డి, నాయకులు తిరుపతి రెడ్డి, శ్యామ్ సుందర్ రెడ్డి, రమేష్ నాయక్, వీరస్వామి ,అయూబ్ పాషా మనోహర్ రెడ్డి ఆరిఫ్ పెంటయ్య, గణేష్ ఆదినారాయణ యాదయ్య దయాకర్ భాస్కర్ నాగరాజు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## తెరుచుకున్న సరళా సాగర్ సైఫన్లు

### - దిగువకు ప్రవహిస్తున్న 3500 క్యూసెక్కుల వరద నీరు



**మదనపురం మేజర్‌న్యూస్:** మదనాపురం మండలంలో ప్రపంచ ప్రఖ్యాతిగాంచిన సరళ సాగర్ జలాశయం ఆటోమేటిక్ సైఫన్లు మంగళవారం తెరుచుకున్నాయి తుఫాను ప్రభావంతో గత రెండు రోజులు గా కురుస్తున్న వర్షాల కారణంగా ఎగువ నుండి వరద నీరు వచ్చి చేరుతుం డడం తో జలాశయానికి సంబంధించి ఒక వుడ్ సైఫన్ ఒక ప్రైమరీ సైఫాన్లు ఓపెన్ అయి నట్లు ప్రాజెక్టు ఏఈ రనిల్ రెడ్డి తెలిపారు సరళ సాగర్ జలాశయం ఆటోమేటిక్ సైఫన్లు తెరుచుకున్న నేపథ్యంలో ఊకశెట్టి వాగు పరిసర ప్రాంతాల రైతులు, మదనపురం సమీపంలో మినీ వంతెనపై రాకపోకలు ఆగిపోయాయి వాహనదారులు జాగ్రత్త వహించాలని కోరారు.

## ఈనెల 29న జిల్లాస్థాయి షూటింగ్ బాల్ ఎంపికలు



**మక్తల్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర షూటింగ్ బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు యం. శ్రీనివాసులు, ప్రధాన కార్యదర్శి సిహెచ్. ఐలయ్య ఆదేశాల మేరకు నారాయణపేట జిల్లా షూటింగ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి విశ్రాంత పీఈటి బి.గోపాలం ఆధ్వర్యంలో ఈ నెల 29 ఆదివారం ఉదయం తొమ్మిది గంటలకు జిల్లాస్థాయి జూనియర్స్ షూటింగ్ బాల్ బాలబాలికల ఎంపికలు మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్లో నిర్వహించి, క్రీడా నైపుణ్యతను ప్రదర్శించిన వారిని ఎంపిక చేసి ప్రాసెస్ సాయి క్రీడలకు పంపుతామని జిల్లా ప్రధాన కార్యదర్శి విశ్రాంతపిఈటి బి.గోపాలం మంగళవారము విలేకరుల సమావేశంలో తెలిపారు. రాష్ట్ర స్థాయి షూటింగ్ బాల్ జూనియర్స్ బాల బాలికల టోర్నమెంట్ కం సెలక్షన్ అక్టోబర్ 3 నుండి 5 వరకు సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్‌లో జరుగురాష్ట్ర స్థాయి టోర్నమెంట్‌కు పంపుతామని బి.గోపాలం తెలిపారు. ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లాలోని షూటింగ్ బాల్ క్రీడల్లో వాలీబాల్ యందు అనుభవం గల క్రీడాకారులు కూడా అర్హులు ఆసక్తిగల బాలబాలికలు 01-04-2005 తర్వాత జన్మించిన వారు అర్హులని, బోనుఫైడ్ ,ఆధార్ కార్డుతో రిపోర్ట్ చేయాలని బి.గోపాలం తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షుడు తాన్ సింగ్, కార్యదర్శి బి.గోపాలం నిర్వహణ కార్యదర్శి అమ్రేష్, రమేష్ ,దామోదర్, ఎన్. రాఘువేందర్, పాల్గొన్నారు.

# ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేరుస్తున్నాం

## - ప్రతిపక్షాలు చేస్తున్న అబద్ధాలను, విమర్శలను నమ్మకండి - ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి





**అమరచింత, మేజర్ న్యూస్:** తెలంగాణ రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి ఉండి, ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయంగా పెట్టుకుని కృషి చేస్తోందని ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. సోమవారం సోమవారం అమరచింత మున్సిపాలిటీ లోని తహసిల్దార్ కార్యాలయ సమీపంలో మహాలక్ష్మి పథకం ద్వారా 500 రూపాయలకు గ్యాస్ సిలిండర్ యొక్క ప్రొసీడింగ్లను మహిళలకు పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. పురపాలక చైర్పర్సన్ వి. మంగమ్మ అధ్యక్షతన జరిగిన గ్యాస్ సిలిండర్ల ప్రొసీడింగ్లను ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి పంపిణీ చేస్తూ మాట్లాడారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం చిత్తశుద్ధితో అమలు చేస్తున్నారని అన్నారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీని రైతులందరికీ అమలు అయ్యేటట్లు బ్యాంకులలో డబ్బులను రైతుల ఖాతాలలో జమచేసి ఇచ్చిందని వాకిటి శ్రీహరి తెలిపారు. అమరచింత మండలంలో 3670 మంది రైతులకు రుణమాఫీ జరిగిందని శ్రీహరి తెలిపారు. రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని వాకిటి శ్రీహరి తెలిపారు. గత ప్రభుత్వం చేసిన 7 లక్షల కోట్ల అప్పుల వల్ల రాష్ట్రంలో అభివృద్ధికి ఆటంకం కలుగుచున్నదని శ్రీహరి ఆందోళన చెందారు. ప్రజా సంక్షేమం కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్విరామంగా కృషి చేస్తూ సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో త్వరలోనే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయుటకు ప్రభుత్వం ప్రణాళికలను రూపొందించుకొని నిరుపేదలకు ఇందిరమ్మ మంజూరయ్యేటట్లు ఏర్పాట్లు జరుగుతున్నదని తెలిపారు. ప్రజా పంపిణీ ద్వారా డిజిటల్ రేషన్ కార్డులను ప్రభుత్వం ప్రజలకు అందేటట్లు ఏర్పాట్లు జరుగుతున్నదని శ్రీహరి తెలిపారు. గ్రామాలలో సిసి రోడ్లకు, మురుగు కాలువలకు నిధులను మంజూరు చేసి నిర్మాణ పనులను చేపట్టిందని శ్రీహరి తెలిపారు. అమరచింత మండల అభివృద్ధికి ఎల్లవేళల కృషి చేస్తానని వాకిటి శ్రీహరి హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి కల్లుగీత సెల్ డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి అయుబ్ ఖాన్, తహసిల్దార్ బి. రమేష్ రెడ్డి, పురపాలక కమీషనర్ నూరుల్ నజీబ్, మేనేజర్ యూసుఫ్, వైస్ చైర్మన్ జిఎస్ గోపి, కౌన్సిలర్లు విజయ రాములు, మాధవి, సింధు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు కేజీ మహేందర్రెడ్డి, పట్టణ అధ్యక్షుడు అరుణ్ కుమార్, శ్యాం కుమార్, ప్రకాశం, వెంకటేశ్వర్ రెడ్డి, లక్ష్మీకాంతరెడ్డి, తౌఫిక్ తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ కూలీల ప్రాణాలతో చెలగాటమాడుతున్న ఆటో డ్రైవర్లు



**అలంపూర్ మేజర్ న్యూస్:** జోగులాంబ గద్వాల జిల్లాలోని ఆయా మండలాలలో గ్రామాలలో వ్యవసాయ కులానికి వెళ్లే కూలీలు తమ ప్రాణాలను లెక్కచేయకుండా ఆటోలపై ప్రైవేటు దీపులపై ఆటో డ్రైవర్లు ప్రైవేటు జీపుల వాహనదారులు లెక్కకు మించి ఎక్కించుకొని వ్యవసాయ కూలీలను తీసుకెళ్తున్నారు. ప్రతిరోజు ప్రైవేట్ వాహనదారులు ఒక్కొక్క ప్రైవేటు వాహనంలో 30 నుంచి 40 మంది వ్యవసాయ కూలీలను ఎక్కించుకొని వెళుతున్నారని ఆరోపణలు వెతుకుతున్నారు. ఏదైనా జరగడానికి సంఘటన జరిగితే పెద్ద ప్రమాదం సంభవిస్తుందని పరిమితికి మించి ఎక్కించుకొని వెళుతున్న వాహనాదారులపై పోలీసు అధికారులు చర్యలు తీసుకోవాలని కూలీలు ఆరోపిస్తున్నారు. ఈ సంఘటన జోగులాంబ గద్వాల జిల్లా రాజోలి మండలంలో ఒక ప్రైవేటు వాహనంలో కూలీలను పరిమితికించి ఎక్కించుకొని గెలుపును దృశ్యాన్ని సూర్యాపత్రిక విలేకరి క్లిక్ మనిపించాడు. రాజోలి మండలంలో పలు గ్రామాల్లో ప్రమాదకరంగా ప్రయాణిస్తున్న ఆటో కూలీలు పెద్ద ధన్వాడ చిన్న ధన్వాడ నసనూరు మాన్దొడ్డి పచ్చర్ల నుండి వివిధ గ్రామాలకు వెళ్లే ఆటోలో సామర్థ్యానికి మించి జనాలను ఎక్కించుకొని వెళ్తున్నారు అయితే ఒక ఆటో కి సుమారు 15 నుంచి 20 మందిని ఇలాగే సామర్థ్యం ఉంటుందని కానీ ఆ గ్రామాల నుంచి వచ్చే ఆటోలలో ఒక్క ఆటోకి 30 నుండి 40 మంది వరకు ఎక్కించుకొని ప్రమాదకరమైన స్పీడుతో ఆటోలు నడుపుతున్నారని అక్కడి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అయితే కొన్ని ఆటోలకు సరైన పత్రాలు కూడా లేకపోవడం మరియు ఆ ఆటోలను నడిపే డ్రైవర్లకు లైసెన్సులు లేకపోవడం ప్రజలను గుబులు చిందిస్తుంది ఇప్పటికైనా ఎలాంటి అనర్థాలు జరగక ముందే దీనికి సంబంధించిన అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని ఆ గ్రామాల ప్రజలు కోరుకుంటున్నారు.

## పెబ్బేరు మార్కెట్ యార్డుకు అవసరమైన సహాయ సహకారాలు అందిస్తాను : ఎమ్మెల్యే



**పెబ్బేరు మేజర్ న్యూస్ :** మంగళవారం ఉదయం పెబ్బేరు మార్కెట్ యార్డు కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణ స్వీకారోత్సవ కార్యక్రమంలో శాసన సభ్యులు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి తన శుభాకాంక్షలు తెలిపారు. మార్కెట్ యార్డు అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన 6 గ్యారంటీలను రాష్ట్రంలో అమలు చేయడం జరుగుతుందని, మహిళలకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్తు, 500 కే సిలిండర్, రూ. 18000 కోట్లతో వ్యవసాయ రుణమాఫీ చేయడం జరిగిందన్నారు. పంట పండించే రైతులందరికీ రైతు భరోసా ఇచ్చేందుకు కమిటీ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. పెబ్బేరు సంత ఆసియా లోనే అతిపెద్దది అని, దీనికి ఉన్న 30.20 ఎకరాల స్థలాన్ని ఎవరూ కబ్జా చేయకుండా ఫెన్సింగ్ చేయిస్తానని హామీ ఇచ్చారు. అంతకు ముందు జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారి స్వరన్ సింగ్ నూతన పాలకవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్‌పర్సన్‌గా గౌని ప్రమోధిని , ఉపాధ్యక్షులుగా విజయవర్ధన్ రెడ్డి స్వీకారం చేశారు. కమిటీ సభ్యులుగా ఎరపగ ఆంజనేయులు, బత్తుల కవిత , సయ్యద్ షాహీన్ బేగం, రామకోటి, కృష్ణయ్య, ఈ. నరసింహా, మధుగాని శంకర్ వెంకటేష్ నాయక్, రామచంద్రయ్య, మోతే రాముడు,చంద్రకళ, ప్రహ్లాద్, బుచ్చయ్య, చైర్మన్ పీఏసీఎస్, శ్రీరంగాపురం జగన్నాథ నాయుడు ప్రమాణ స్వీకారం చేశారు. మార్కెట్ శాఖ అధికారి స్వరన్ సింగ్, వనపర్తి మార్కెట్ యార్డు చైర్ పర్సన్ శ్రీనివాస్ గౌడ్, పెబ్బేరు మున్సిపల్ చైర్ పర్సన్ కరుణశ్రీ, పాలక వర్గ సభ్యులు, కౌన్సిలర్లు, పార్టీ కార్యకర్తలు, రైతులు పాల్గొన్నారు.

## మహాలక్ష్మి పథకం సిలిండర్ ప్రొసీడింగులు పంపిణీ



**నర్వ మేజర్ న్యూస్:** నర్వ మండల పరిధిలోనీ కల్వాల్ గ్రామంలో,కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరచిన 6 పథకాలలో ఒకటైన మహాలక్ష్మి పథకం మంగళవారం రోజు గ్రామపంచాయతీ దగ్గర సిలిండర్ ప్రొసిడింగ్ లను అందజేయడం జరిగింది. దరిద్రరేఖకు దిగువ ఉన్నవారి పై ఆర్థిక భారం తగ్గించడం మరియు కాలుష్య రహిత వంట మద్యమం దృష్టిలో ఉంచుకొని అర్హులైన వారికీ ప్రభుత్వం ప్రొసీడింగ్ పత్రాలు పంపిణి చేశారు, కల్వాల్ గ్రామంలోనే 273 ప్రొసీడింగ్ పత్రాలు పంపిణి చేశారు,రాని వారు ఎవరైనా ఉంటే అధర్య పడొద్దని అందరికి ప్రొసీడింగ్ పత్రాలు తప్పకుండా అందిస్తామని పంచాయితీ కార్యదర్శి గంగాధర్ తెలిపారు.ఇ కాయక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు మాజీ ఎంపీటీసీ సుధాకర్ రెడ్డి, జగదీశ్ రెడ్డి, మనోహర్ రెడ్డి, డబ్బా నర్సిములు, ఏ చంద్రకాంత్, విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు రాకేష్, మరటి సుదర్శన్ రెడ్డి, రామాంజనేయులు, డీలర్ అంపయ్య తదితరులు పాల్గొన్నారు.

## చీపురు పట్టిన అలంపూర్ న్యాయమూర్తి



**అలంపూర్ మేజర్ న్యూస్:** స్వచ్ఛ భారత్ కార్యక్రమంలో భాగంగా అలంపూర్ న్యాయస్థానం ప్రాంగణంలో మంగళవారం అలంపూర్ న్యాయమూర్తి కమలాపురం కవిత , బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మెలిపెద్ది సురేష్ కుమార్, పీ పీ కార్తీక్, న్యాయవాదులు తిమ్మారెడ్డి, గవ్వల శ్రీనివాసులు, వెంకటేష్, పోలీసులు కోర్టు సిబ్బంది తదితరులు చీపురు పట్టిఊడ్చి స్వచ్ఛభారత్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయమూర్తి చీపురు పట్టి కోర్ట్ పరిసరాలను శుభ్రం చేసారు ఆమె తో పటు న్యాయవాదులు, సిబ్బంది, మరియు పోలీసులు చీపురు పట్టారు, కోర్ట్ ప్రాంగణంలో కలుపు మొక్కలను పీకేశారు, న్యాయ మూర్తి మాట్లాడుతూ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సిబ్బందిని, కక్షిదారులను కోరారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు సురేష్ కుమార్ మాట్లాడుతూ హై కోర్ట్ ఆదేశాలమేరకు స్వచ్ఛభారత్ కార్యక్రమం అలంపూర్ న్యాయమూర్తి కవిత ఆధ్వర్యంలో 10 రోజులపాటు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు.

## స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలి

### - జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం




**నాగర్ కర్నూల్, మేజర్ న్యూస్:** పరిసరాల పరిశుభ్రత కాపాడుకోవడమే కాకుండా స్వచ్ఛతను జీవన విధానంగా మార్చుకోవాలని నాగర్ కర్నూల్ జిల్లా అదనపు కలెక్టర్ దేవ సహాయం అన్నారు. స్వచ్ఛత హి సేవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని బాలికల పాఠశాల నుంచి ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అడినల్ కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై పాల్గొన్నారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ మాట్లాడుతూ ప్రజలు కూడా ఆరోగ్య పరిరక్షణ కోసం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. మన ఇంటి పరిసరాల్లో నీరు నిలువగా ఉండకుండా చూసుకోవాలని అన్నారు. అనంతరం పట్టణంలోని బాలికల పాఠశాల నుంచి విద్యార్థులతో కలిసి అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని కోరుతూ ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్స్పెక్టర్ మురళితో పాటు పురపాలక సంఘ కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది, జిల్లా యూత్ స్పోర్ట్స్ ఆర్గనైజేషన్ సభ్యులు, పాఠశాల మరియు కళాశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## లబ్ధిదారులకు రు.500 సబ్సీడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేసిన కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు



**ఐజ.మేజర్ న్యూస్:** అలంపూర్ తాలూకా ఐజ మండలంలోని ఉత్తనూర్ గ్రామంలో ఎఐసీసీ సెక్రెటరీ మాజీ ఎమ్మెల్యే ఎస్ ఏ సంపత్ కుమార్ ఆదేశాల మేరకు ఐజ మండల అధ్యక్షుడు జయన్న ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకం మహిళల జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతోందని రైతు వేదిక లో మహాలక్ష్మి పథకం లబ్దిదారులకు సబ్సిడీ గ్యాస్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ ఐజ మండల అధ్యక్షులు ఉత్తనూర్ జయన్న మాట్లాడుతూ..కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా అర్హులైన ప్రతి కుటుంబానికి 500 రూపాయలకే గ్యాస్ సిలిండర్ అందిస్తామని తెలిపారు. ప్రజల సంక్షేమమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఉత్తమ జయన్న, రాముడు,నాగన్న,కుర్వ పరమేశ్ , లక్ష్మన్న, శేషన్న, పెద్దన్న, ఏసన్న మరియు గ్రామ లబ్బిదారులు, మరియు కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటింటికి స్వచ్ఛమైన తాగునీరు అందించాలి

### - మంచినీటి సరఫరా పై అవగాహన కలిగి ఉండాలి - ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీధర్ రావు
### - గ్రామ మంచినీటి సహాయకుల నాలుగు రోజుల శిక్షణ శిబిరం ప్రారంభం





**లింగాల మేజర్ న్యూస్:** ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు సరఫరా చేసేందుకు కృషి చేయాలని ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీధర్ రావు సూచించా రు. మంగళవారం మండల కేంద్రమైన లింగాలలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజుల శిక్షణ తరగతులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంచినీటి సరఫరాలో గ్రామ మంచినీటి సహాయకులకు అవగాహన కలిగి ఉండాలని దిశ నిర్దేశం చేశారు. ప్రజల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా మిషన్ భగీరథ ద్వారా అన్ని గ్రామాలకు ఇంటింటికి ప్రతిరోజు స్వచ్ఛమైన నీరు అందించాలని లక్ష్యం సిద్ధించడానికి ఈ శిక్షణ కార్యక్రమం దోహదపడు తుందని అన్నారు. ప్రతిరోజు గ్రామాల్లో నీటిని సకాలంలో సక్రమంగా ఎలాంటి ఇబ్బందు లు రాకుండా అందించడంలో గ్రామ మంచినీటి సహాయకుల పాత్ర కీలకమని అన్నారు. నీటి నాణ్యత పరీక్షలు- క్లోరినేషన్, చేతిపంపుల వాడకం మరమ్మత్తులు, పైప్ లైన్ నిర్వహణ, మోటారు ప్యానల్ బోర్డ్ మరమ్మతులు పై అవగాహన కల్పించడానికి ప్రతిరోజు ఒక అంశంపై ఇచ్చే శిక్షణ ను సద్వినియోగ పర్చుకొని నైపుణ్యాన్ని సాధించాలని సూచించారు. వాటర్ గ్రిడ్ ఈఈ సుధాకర్ సింగ్ మాట్లాడుతూ మిషన్ భగీరథ ద్వారా ప్రజలకు అందిస్తున్న తాగునీటి పట్ల అశ్రద్ధ వహించరాదని పైప్ లైన్లు ఎప్పటికప్పుడు పర్యవేక్షించి లీకేజీ లో ఉన్నచోట వెంటనే మరమ్మతులు చేసి మంచినీటి సరఫరా అందించాలని సూచించారు. ఆర్డబ్ల్యూఎస్ డీఈ హేమలత మాట్లాడుతూ గ్రామాల్లో ఖచ్చితమైన ప్రమాణాలతో స్వచ్ఛమైన నీరు అందించాలని అన్నారు. గ్రామాల్లో మంచినీటి ట్యాంకులను క్షుణ్ణంగా పరిశీలించి ఎప్పటికప్పుడు శుభ్రంగా ఉంచాలని క్లోరినేషన్ చేసిన పరిశుభ్రమైన నీటిని మాత్రమే కుళాయిల్లో సరఫరా చేసేందుకు అన్ని చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆర్ వో వాటర్ తాగడం వల్ల లాభాల కంటే నష్టాలు అధికంగా ఉంటాయని ఒకరకంగా డబ్బులు పెట్టి రోగాన్ని కొన్న వారమవు తామని అన్నారు. ట్యాంకుల లో నీటిని క్లోరినేషన్ చేస్తారని గుర్తు చేశారు. మిషన్ భగీరథ ద్వారా సరఫరా అయ్యే నీటిలో అన్ని రకాల ఖనిజ లవణాలు ఉంటాయని ఈ నీటిని తాగడం ద్వారా మనిషి ఆరోగ్యంగా ఉంటారన్నారు. తొలి రోజు నీటి నాణ్యత పరీక్షలు- క్లోరినేషన్ పై నీటి నాణ్యత జిల్లా మాస్టర్ ట్రైనర్ రమేష్ అవగాహన కల్పించారు. ఆర్ ఓ వాటర్ కన్నా మిషన్ భగీరథ నీరు మిన్న అని ప్రయోగాత్మకంగా ఆయన వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఈఈ శ్రీధర్ రావు, వాటర్ గ్రిడ్ ఈ ఈ సుధాకర్ సింగ్, ఆర్ డబ్ల్యుఎస్ డిఈ హేమలత, ఆర్డబ్ల్యుఎస్ ఏఈ బలరాం నాయక్ పాల్గొన్నారు.

## ఐజ సబ్ మార్కెట్ యార్డ్‌ను, మార్కెట్ యార్డ్‌గా ప్రకటించాలి

### - అలంపూర్ నూతన మార్కెట్ యాడ్ చైర్మన్ దొడ్డపకి వినతి పత్రం



**ఐజ మేజర్ న్యూస్:** ఐజ మండలంలో గతం నుండి సబ్ మార్కెట్ యార్డ్ కొనసాగుతుండగా ప్రస్తుతం రైతుల అవసరాల నిమిత్తం మార్కెట్ యార్డ్ గా ప్రకటించాలని రైతుల పక్షాన మంగళవారం ఐజ కాంగ్రెస్ నాయకులు నూతనంగా ఎన్నికైన అలంపూర్ మార్కెట్ యాడ్ కమిటీకి ఒక వినతి పత్రం అందజేశారు.ఐజ మండల పరిధిలో దాదాపు 45 వేల ఎకరాల విస్తీర్ణం కలిగిన పంట భూమి ఉండడంతోపాటు ఆర్డీఎస్ కెనాల్ బెల్టు ఉండడంతో ఈ ప్రాంత రైతులకు దగ్గరలోని మార్కెట్ యార్డ్ అవసరమై ఉన్నదని తెలుసుకు న్న ఐజ కాంగ్రెస్ నాయకులు రైతుల పక్షాన రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి మాస్టర్ షేక్షావలాచారి ఆధ్వర్యంలో మంగళవారం అలంపూర్ చౌరస్తాలో నూతనంగా ఏర్పాటైన మార్కెట్ యార్డ్ కమిటీకి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కమిటీ తీర్మానించిన అనంతరం జిల్లా కలెక్టర్ కి అందజేసి వీలైనంత త్వరగా ఐజను మార్కెట్ యార్డ్ గా ప్రకటించాలని నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాణమ్మ ,జిల్లా ఎస్సీ సెల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మద్దిలేటి, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు పాండురంగ, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ సెక్రటరీ ఫిరోజ్ ,పట్టణ ఉపాధ్యక్షుడు కృష్ణారెడ్డి ,మైనార్టీ నాయకులు శాలు, బీసీ సెల్ టౌన్ ప్రెసిడెంట్ బసవరాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాకు నూతనంగా ఆరుగురు ట్రైనింగ్ ఎస్సైలు : జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్



**నారాయణపేట మేజర్ న్యూస్:** జోగులాంబ జోన్-7 డిఐజి ఎల్ ఎస్ చౌహాన్ నూతనంగా పన్నెండు నెలల శిక్షణ పొందిన ఆరుగురు ప్రొబిషనరీ ఎస్ఐలను నారాయణపేట జిల్లాకు కేటాయించడం జరిగిందని సివిల్ సబ్ ఇన్స్పెక్టర్ లుగా ఏ మహేశ్వరి, టి రేవంత్, ఎం శివ శంకర్, జి. గాయత్రి రిజర్వ్ సబ్ ఇన్స్పెక్టర్ లుగా బి. కృష్ణ చైతన్య ఎల్ శిరీష. లు నియమించిన సంధర్భంగా మంగళవారం ఉదయం జిల్లా ఎస్పీ కార్యాలయంలో ఎస్పీ యోగేష్ గౌతమ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఎస్పీ ట్రైనింగ్ ఎస్సైలకు శుభాకాంక్షలు తెలిపి వాళ్ల పేరు, చిరునామా, విద్య అర్హతలు తదితర వివరాలను అడిగి తెలుసుకున్నారు. మీరంతా ఇప్పటి నుండి జిల్లా పరిధిలో విధులు నిర్వర్తించాల్సి ఉంటుంది అని అను నిత్యం ప్రజలతో మమేకమవుతు వారితో మాట్లాడుతూ ప్రజా సమస్యలు తెలుసుకుని వారి సమస్యలు పరిష్కరించే దిశగా కృషి చేయాలని పోలీస్ విధులు బాధ్యతయుతంగా నిర్వర్తించాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పిసి నుండి ఏఎస్ఐ వరకు మరియు జిల్లా పరిధిలోని వివిధ విభాగాల్లో ఒక్కోనెల విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ సమయంలోనే గ్రేహౌండ్స్, ట్రాఫిక్, సాంకేతికత తదితర ట్రైనింగ్స్ కూడా ఉంటాయని తెలిపారు. ఎక్కడ ఎలాంటి తప్పులు చేయరాదూ అని పోలీస్ ఇమేజ్ పెంచే విధంగా విధులు నిర్వర్తించాల్సి ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి లు ఎన్ లింగయ్య, మహేష్, ఆర్ఐ నరసింహ, సూపర్డెంట్ శంకర్ లాల్ తదితరులు పాల్గొన్నారు.

## తలుపునూరులో మేఘూన్న ఆర్థిక సహాయం



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** ఈరోజు రేవల్లి మండలం తలుపునూరు గ్రామానికి చెందిన ఉప్పరి బాలస్వామి ఆరోగ్యం బాగలేక చనిపోయారు.ఇట్టి విషయాన్ని తలుపునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మండలా ఇన్చార్జ్ సత్య శిలా రెడ్డికి విషయం తెలుపగా %మీూా% తుడి మేఘారెడ్డి అభయహస్తం ద్వారా చనిపోయిన ఉప్పరి బాలస్వామి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం పంపారు ఇట్టి రూపాయలను తలుపునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు ఈ కార్యక్రమంలో తలుపునూరు గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు మాజీ వైస్ ఎంపీపీ ఎక్కే వెంకటేష్ బాలరాజు పార్టీ అధ్యక్షులు నరసింహ మాజీ వార్డు సభ్యులు పెద్ద కురుమతి రెడ్డి మైబు రాజ వర్ధన్ రెడ్డి తిరుపతయ్య కురుమయ్య వెంకటయ్య వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అక్షర హై స్కూల్ విద్యార్థి క్రీడల్లో రాష్ట్రస్థాయిలో ప్రతిభ

### అభినందించిన పాఠశాల ప్రిన్సిపల్ యు.మహేందర్



**ఐజ మేజర్ న్యూస్:** అయిజ మండల కేంద్రంలోని అక్షర హైస్కూల్లో 8వ తరగతి చదువుతున్నటువంటి విద్యార్థి మోహన్ మహబూబ్ నగర్ జిల్లా కోయిలకొండ లో జరిగినటువంటి టార్గెట్ బాల్ పోటీలలో పాల్గొని మహబూబ్ నగర్ జిల్లా జట్టుకు ఎంపిక అయ్యారు. ఈ జట్టు తెలంగాణ రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ 6%ష్ట్ర% జూనియర్ ఇంటర్ డిస్టిక్ చాంపియన్షిప్ లో పాల్గొని ద్వితీయ బహుమతి సాధించారు. మహబూబ్‌నగర్ జట్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థి మోహన్‌ని పాఠశాల కరస్పాండెంట్ యు.మహేందర్ అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ అక్షర స్కూల్లో చదువుతోపాటు క్రీడల సైతం ప్రాధాన్యత ఉంటుందని ఆయన తెలిపారు. మహబూబ్ నగర్ జట్టులో ప్రతిభ కనబరిచిన విద్యార్థి మోహన్ కు ప్రిన్సిపాల్ శుభాకాంక్షలు తెలిపారు. ప్రిన్సిపాల్‌తో పాటు, ఉపాధ్యాయులు వెంకటేష్, మాధవి, వర్మ, పీఈటీలు నరేష్, శివరాజ్, శ్యామ్, ప్రసాద్, పాఠశాల విద్యార్థులు మోహన్ ని అభినందించారు.

## స్వచ్ఛత సేవలో అలంపూర్ మున్సిపాలిటీ




**అలంపూర్ మేజర్ న్యూస్** :అలంపూర్ మున్సిపాలిటీ పరిధిలో స్వచ్ఛత ఈ సేవ లో భాగంగా మున్సిపల్ కమిషనర్ ,ఆదేశాల మేరకు మల్ల మూత్ర విసర్జన ప్రదేశాలను బస్టాండు మరియు 5వ వార్డు కందకం దగ్గర గుర్తించి అక్కడ పారిశుద్ర కార్యక్రమం చేసి బ్లీచింగ్ పౌడర్ వేయడమైనది అలాగే దేవాలయం దగ్గర పుష్కర ఘాట్ కొంత ప్రాంతంలో శుభ్రపరచ నైనది ఇట్టి కార్యక్రమంలో వార్డ్ ఆఫీసర్లు నరసింహ గారు షేక్ష గారు వెంకట్ రాములు గారు ఆంజనేయులు గారు శానిటేషన్ ఇన్స్పెక్టర్ మద్దిలేటి గారు మరియు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## గ్రామ సౌభాగ్యమే దేశ సౌభాగ్యం



**మాగనూరు మేజర్ న్యూస్:** కొల్పూరు గ్రామంలో స్వచ్ఛతాహి సేవ 2024 పక్షయోత్సవాలలో భాగంగా మంగళవారం ఎంపీపీ ఎస్ పాఠశాలలో పంచాయతీ కార్యదర్శి భాస్కర్ ఆధ్వర్యంలో విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించరు. స్వచ్ఛతాహి సేవా 2024 పక్షోత్సవాలు సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ 2 వరకు గాంధీ జయంతిని పురస్కరించుకుని గాంధీ కలలుగన్న గ్రామ స్వరాజ్యం మరియు గ్రామాభివృద్ధి లో భాగంగా స్వచ్ఛతాహి సేవా కార్యక్రమం ప్రజల అవగాహనతో పాటు విద్యార్థులలో ఎంతో మార్పునకు ఉపయోగపడుతుందని పి హెచ్ ఎం కొల్పూర్ %జు%. తిమ్మన్న, మాగనూరు మండలం నోడల్ అధికారి మురళీధర్ రెడ్డి అభిప్రాయపడరు, ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు హారిక, అకాడమిక్ ఇన్స్పెక్టర్ చంద్రశేఖర్, పాఠశాల విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్ఎస్ డే వేడుకలు



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలో బస్టాండ్ ఆవరణలో ఎన్ఎస్ఎస్ డే వేడుకలు ఘనంగా నిర్వహించారు. జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థులు వివిధ నాటక ప్రదర్శనలతో బస్టాండ్లో ప్రయాణికులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మాట్లాడుతూ కళ్ళ ముందు ఏదైనా సంఘటన జరిగినప్పుడు ప్రతి ఒక్కరం మానవతా దృక్పథంతో స్పందించి సహాయం చేయాలని తెలిపారు. మరోవైపు ఈ కార్యక్రమంలో ప్రధాన రహదారి గుండా బస్టాండ్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ యొక్క గొప్పతనం అవసరం గురించి విద్యార్థులు నినాదాలతో అవగాహన కల్పించారు. కళాశాలలో విద్యార్థులు ఎన్ఎస్ఎస్ పేరుతో ప్రదర్శన కల్పించి ముగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ కమర్ షాజహాన్ సుల్తానా మరియు ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ రామకృష్ణ ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు పనులు వేగవంతంగా పూర్తి చేయాలి

### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** సోలార్ విద్యుత్ పనులను అధికారులు త్వరితగతిగా పూర్తి చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, అన్నారు. టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, హైదరాబాద్ నుండి మంగళవారం నాడు జిల్లా కలెక్టర్, విద్యుత్ శాఖ అధికారులతో కొండారెడ్డిపల్లి సౌర విద్యుత్ పనులపై గూగుల్ మీట్ నిర్వహించినారు. నాగర్ కర్నూలు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్‌హాల్లో నుండి విద్యుత్ శాఖ అధికారులుతో జిల్లా కలెక్టర్ పాల్గొన్నారు. టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ ముషారఫ్ అలీ ఫరూఖీ, మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ప్రభుత్వం సోలార్ విద్యుత్ ను వినియోగించుకునే ప్రయత్నంలో భాగంగా, పైలెట్ ప్రాజెక్టు గ్రామంగా సోలార్ విద్యుత్ కు మార్చే ప్రయత్నంలో కింద ఎంపిక చేసిన కొండారెడ్డిపల్లి గ్రామంలో అధికారులంతా సోలార్ విద్యుత్ పై అందుకు కావలసిన కార్యాచరణ ప్రణాళికను వేగవంతంగా పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని, తాను త్వరలో గ్రామాన్ని సందర్శిస్తానని సీఎండి తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొండారెడ్డిపల్లి గ్రామంలో సోలార్ విద్యుత్ పై కొనసాగుతున్న పనులపై కలెక్టర్ సిఎండికి వివరించారు. నాగర్ కర్నూలు జిల్లా వంగూరు మండలంలోని కొండారెడ్డిపల్లి గ్రామంలోని గృహ అవసరాలకు సంబంధించి 499 సర్వీస్ కనెక్షన్లు ఉన్నాయని, వాణిజ్య అవసరాలకు సంబంధించి 66 సర్వీస్ కనెక్షన్లు, పరిశ్రమలకు సంబంధించి 10 సర్వీస్ కనెక్షన్లు, వ్యవసాయ కనెక్షన్లు 867 ఉన్నాయని, విద్యుత్ దీపాలకు సంబంధించి ఏడు కనెక్షన్లు ఉన్నాయని, విద్యకు సంబంధించి రెండు కనెక్షన్లు ఉన్నాయని వీటన్నిటికీ కావాల్సిన ఓల్టేజ్. దానికి తగ్గ ప్రణాళికలు సిద్ధంగవున్నాము అని తెలిపినారు. కొండారెడ్డిపల్లి గ్రామంలో కొనసాగుతున్న గ్రామంలో సోలార్ విద్యుత్ పైలెట్ ప్రాజెక్టు ద్వారా రైతులు, గృహ సముదాయాలు, కుటుంబాల వారీగా పేర్లు నమోదు తదితర అంశాలను రానున్న మూడు రోజుల్లో పూర్తి చేస్తామని తెలిపినారు. అనంతరం జిల్లా కలెక్టర్ అధికారులు తో మాట్లాడుతూ రాష్ట్రంలోనే ప్రథమంగా కొండారెడ్డిపల్లి గ్రామంలో సాంప్రదాయేతర ఇంధన వనరుల వినియోగాన్ని ప్రోత్సహించేందుకు, కాలుష్య రహిత పర్యావరణహిత ఇంధన వినియోగం కొరకు సౌర విద్యుత్ ఉత్పత్తి ని చేపట్టి వినియోగంలోనికి తీసుకువచ్చే పనులను అధికారులు అత్యంత వేగవంతంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ అధికారులు ఆదేశించారు. గ్రామంలో సోలార్ ప్రాజెక్టుకు కావలసిన భూసేకరణ పనులను వేగవంతంగా పూర్తి చేయాలని వంగూర్ తాహసిల్దార్ ను కలెక్టర్ ఆదేశించారు. కొండ రెడ్డి పల్లి గ్రామం అభివృద్ధి నోడల్ అధికారి డాక్టర్ జివి రమేష్, జిల్లా విద్యుత్ శాఖ ఎస్ఈ వెంకటేశ్వర్లు, డిపిఓ రామ్మోహన్ రావు విద్యుత్ శాఖ డిఈ శ్రీధర్ శెట్టి విద్యుత్ శాఖ అధికారు తదితరులు పాల్గొన్నారు.

## పెండింగ్ జితాలకోసం మిషన్ భగీరథ ప్లాంట్ ముందు ధర్నా

### - మిషన్ భగీరథ కార్మికులకు పెండింగ్ జీతాలు వెంటనే చెల్లించాలి
### - ఐఎఫ్టియు జిల్లా ప్రధాన కార్యదర్శి చింతరేవుల కృష్ణ




**ధరూర్ మేజర్ న్యూస్:** మండల పరిధిలోని చింతరేవుల గ్రామశివార్ లో మిషన్ భగీరథ ఐహెచ్పి కంపెనీ క్రింద పనిచేస్తున్న కార్మికులు గత 7నెలలగా నుండి పెండింగ్ లో ఉన్న తమ జీతాలను వెంటనే చెల్లించాలని , ప్రతి నెల 5వ తారీఖు లోపు జీతాలు చెల్లించాలని ఉద్యోగ భద్రత, గుర్తింపు కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ మిషన్ భగీరథ ప్లాంట్ ముందు ధర్నా చేపట్టారు. ఈ యొక్క ధర్నాకు ఐఎఫ్టియు జిల్లా ఉప అధ్యక్షులు ఉప్పెరు గజ్జల కృష్ణ మాట్లాడుతూ మిషన్ భగీరథ పనిచేస్తున్న కార్మికుల సమస్యలను సదరు కాంట్రాక్టర్లు అధికారులు పట్టించుకోవడం లేదని, గత పాలకులు వీరిని గుమస్తాలుగా చూసారని నేటి ప్రభుత్వం అయిన జీతాలు పెంచి సక్రమంగా ఉద్యోగులకు ఈఎస్ఐ సౌకర్యాలు, బోనస్ కల్పించి న్యాయం చేయాలని కోరారు. 7నెలల నుండి జీతాలు ఇవ్వకపోతే కార్మికుల కుటుంబాలు ఎట్లా గడుస్తాయన్నారు. ఎవరైనా జీతాలు హక్కులు అడిగితే నిర్దాక్షిణ్యంగా తొలగిస్తున్నారని మండిపడ్డారు. జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదన్నారు , కాంట్రాక్టర్ బెదిరింపులకు గురిచేస్తున్నారాన్నారు . బోనస్ లు లేని కార్మికులు మిషన్ భగీరథ కార్మికులు మాత్రమే అన్నారు. మాట్లాడి 7నెలల పెండింగ్ జీతాలు వేయించాలని కోరారు.కార్మికులు మా సమస్యలు పరిష్కారం చేయకపోతే పెద్ద ఎత్తున ఉద్యమం చేస్తామని తెలిపారు. ధర్నా అనంతరం కాంట్రాక్టర్ మోహన్ వచ్చి రెండు రోజుల్లో మీ జీతాలు అకౌంట్లో వస్తాయి సమ్మె విరమించుకోండి అని చెప్పగా కృష్ణ కాంట్రాక్టర్ మోహన్ దగ్గర ఫోన్ మాట్లాడారు ఆయన గురువారం సాయంత్రం లోపు మీ కార్మికుల జీతాలు మీ కార్మికుల అకౌంట్లో జమయితాయి అని చెప్పగా ఒకవేళ గురువారం సాయంత్రం లోపు కార్మికుల అకౌంట్లో అమౌంట్ జమగాకపోతే శుక్రవారం ఉదయం సమ్మె ప్రారంభం చేసుకోవచ్చని కాంట్రాక్టర్ హామీ ఇచ్చారు దీనికి కార్మికులు అంగీకరించి సమ్మె విరమించారు. కార్యక్రమంలో లక్ష్మిరెడ్డి,సురేష్ , రాములు,జంబయ్య,మౌలాలి. శ్రీను,ప్రకాశం,హనుమంతు,హుస్సేన్ భాష,లాలు, మహమ్మద్ భాష,జైపాల్, అశోక్,కృష్ణంరాజు,రంగన్న కిరణ్, బీమేష్ ,నరసింహులు, వెంకట్, గోపాలు,కళ్యాణ్ హనుమంత్, వేరేష్,రాము తదితరులతో పాటు కార్మికులు పాల్గొన్నారు.

## పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరు మార్చవద్దండి : కోశాధికారి ఇల్లూరి వెంకటరామయ్య శెట్టి



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** పొట్టిశ్రీరాములు యూనివర్సిటీ పేరును ప్రస్తుత ప్రభుత్వం సురవరం ప్రతాప రెడ్డి యూనివర్సిటిగా ప్రకటించడం జరిగిందని ఆర్యవైశ్యుల కోశాధికారి ఇల్లూరి వెంకటరామయ్య శెట్టి అన్నారు. మంగళవారం రోజు ఆర్యవైశ్యుల సంఘం ఆధ్వర్యంలో అలంపూర్ తాసిల్దార్ మంజులకు వినతిపత్రం అందజేశారు. వెంకట్రామయ్య శెట్టి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం పొట్టి శ్రీరాములు యూనివర్సిటీ పేరును ప్రస్తుతం సురవరం ప్రతాపరెడ్డి యూనివర్సిటీగా మార్చడం సరైన పద్ధతి కాదన్నారు. ఇది రాష్ట్రంలోని ఆర్యవైశ్యుల మనోభావాలకు దెబ్బతీసే విధంగా ఉందన్నారు. పొట్టి శ్రీరాముల యూనివర్సిటీని అలాగనే కొనసాగించాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని ఉన్న ఆర్యవైశ్యులందరూ సురవరం ప్రతాపరెడ్డికి వ్యతిరేకం కాదని ఈ సందర్భంగా తెలిపారు. సురవరం ప్రతాపరెడ్డి పేరును వేరే ఏదైనా నామకరణం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు చిలుకూరు వెణుగోపాలయ్య ,ప్రధానకార్యదర్శి చిలుకూరు రమేష్ గుప్త ,కోశాధికారి ఇల్లూరి వెంకట్రామయ్య శెట్టి, ఉపకోశాధి కారి గొందిమల్ల శ్రీధర్, శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి నిత్యాన్నసత్రం ప్రధాన కార్యదర్శి చిలుకూరి నాగరాజు కోశాధికారి గొందిమల్ల తిరుపాలయ్య శెట్టి, మాజీ అధ్యక్షులు ఇస్కాల రవిప్రకాష్,మాజీ ప్రధాన కార్యదర్శి జూటూరు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ వల్లనే కొడంగల్ నియోజకవర్గంలో ఎన్నో అభివృద్ధి పనులు







**మద్దూరు మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్ర సీఎంగా ప్రాతినిధ్యం వహిస్తున్న సీఎం రేవంత్ రెడ్డి కొడంగల్ నియోజకవర్గం నుండి గెలుపొందడం వల్లనే రాష్ట్రంలోని అన్ని నియోజకవర్గాలతో పాటు ప్రత్యేకంగా కొడంగల్ నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని మద్దూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నర్సిములు ఫోన్ ద్వారా విలేకరులతో చిట్ చాట్ గా మాట్లాడారు. మద్దూరు పట్టణ కేంద్రానికి డిగ్రీ కళాశాల, ప్రభుత్వ ఆసుపత్రిలో డాక్టర్ల ఏర్పాటు మరియు 6 కోట్లతో పట్టణ కేంద్రంలో డివైడర్ రోడ్డు, 25 కోట్లతో గురుకుల పాఠశాల, 8 కోట్ల రూపాయలతో మద్దూరు నుండి నారాయణ పేట వెళ్లే రోడ్డు విస్తీర్ణం అభివృద్ధి పనులు కొనసాగుతున్నాయని అన్నారు.మాజీ ఎమ్మెల్యే పట్నం నరేందర్ రెడ్డి గత 5 సంవత్సరాలు ఎమ్మెల్యేగా కొనసాగిన నియోజకవర్గంలో ఎలాంటి అభివృద్ధి చేయలేదన్నారు. కొమ్మూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల నందు ముక్కిన బియ్యంతో మధ్యాహ్న భోజనం పెట్టడం అనే అంశం అవాస్తవమని రాజకీయ కోణంతో నిలువ ఉన్న బియ్యాన్ని ప్రత్యేకంగా భూతద్దంతో చూసి ఈ ప్రాంతంలో రాజకీయ అలజడి కొనసాగించాలనే కోణంలో ఉన్నారని ఎద్దేవా చేశారు. కొడంగల్ నియోజకవర్గం అన్నది మరికొన్ని రోజుల్లో తెలంగాణ రాష్ట్రానికే ఆదర్శనీయవంతంగా అభివృద్ధి చెందుతుందని అభిప్రాయపడ్డారు. మద్దూరు మండల కేంద్రంలో అన్ని గ్రామాలను అభివృద్ధికి సూచికగా మారుస్తామని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ప్రతిపక్ష పార్టీలు, సహచరులు సహకరించాలని కోరారు.

## స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా విద్యార్థులచే ప్రతిజ్ఞ



**ఐజ.మేజర్ న్యూస్ :** జోగుళాంబ గద్వాల జిల్లా అయిజ పురపాలక సంఘం - మునిసిపల్ కమిషనర్ లక్ష్మా రెడ్డి ఆదేశానుసారం పట్టణ పరిధిలో గీతాంజలి హై స్కూల్ లో విద్యార్థినీ విద్యార్థులచే స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత కార్యక్రమంలో భాగంగా స్వచ్ఛతపై ప్రతిజ్ఞ చేయించడం జరిగింది. ఈ సందర్భంగా మునిసిపల్ మేనేజర్ అశోక్ రెడ్డి సూచన మేరకు ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ సురేష్ విద్యార్థులకు తమ తమ ఇండ్ల పరిసరాలలో పరిశుభ్రంగా ఉంచుకోవాలని అలాగే మి చుట్టూ ప్రక్కల వారు కూడా పరిశుభ్రత పాటించేలా అవగాహన కల్పించాలని సూచించారు. కార్యక్రమంలో గీతాంజలి స్కూల్ కరస్పాండెంట్ వెంకటేష్ మునిసిపల్ స్టాఫ్ నరేష్, సురేందర్, ప్రకాష్,రాకేష్ స్కూల్ ఉపాధ్యాయులు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కరాటేలో బంగారు పతకాలు సాధించిన మాస్టర్ కేశవ్ అకాడమీ విద్యార్థులు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** ఈనెల 22న షాద్ నగర్ లో నిర్వహించిన ఓపెన్ నేషనల్ చాంపియన్ షిప్ 2024 పోటీల్లో నారాయణపేట జిల్లా కేంద్రంలో మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీలో శిక్షణ పొందుతున్న రాజేశ్వరి, ప్రశస్త, మహేశ్వరి, అమూల్య, లు పాల్గొని నేషనల్ లెవెల్ లో నిర్వహించిన కతాస్ లో అందరికంటే మెరుగైన ప్రదర్శన కనబరిచి గోల్డ్ మెడల్లు సంపాదించి నందుకు విద్యార్థులను అభినందించిన మాస్టర్ కేశవ్ కరాటే అకాడమీ ఆల్ ఇండియా వైస్ ప్రెసిడెంట్ మాస్టర్ అశోక్. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నారాయణపేట జిల్లా 'షీ' టీమ్ అఫిసర్ బాలరాజ్ మాట్లాడుతూ, ఈ కాలంలో, ప్రతి ఒక్కరు విధిగా ఆత్మరక్షణ కొరకు కరాటే, వ్యాయామం, నేర్చుకోవడం ఎంతో ముఖ్యమని, కరాటే నేర్చుకోవడం ముఖ్యమని ఎవరైనా సరే కష్టమైన పనినైన ఇష్టంతో చేస్తేనే భవిష్యత్తులో మనం ఆరోగ్యంగా ఉండో చాన్నారు ఈ కార్యక్రమంలో కరాటే శిక్షణ పొందుతున్న విద్యార్థులు ఆరాధ్య, శివ శంకర్. రిత్విక్. భవేశ్. అఖిల్, భాను. బృంద, సమీక్ష, మేఘన, ఆనంద్, ముకుందా, కార్తిక్, జతిన్ పేరెంట్స్ రఘు.ఆనంద్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలు మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి



**కోస్గి మేజర్ న్యూస్:** క్రీడలు సమస్య పరిష్కార సామర్థ్యాన్ని , జ్ఞాపక శక్తి సామర్థ్యాన్ని, ఏకగ్రతను పెంచుతాయని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీకృష్ణ గౌడ్ తెలిపారు. మంగళవారం పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుచున్న 68వ స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా హ్యాండ్ బాల్ సెలక్షన్ ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ క్రీడలు ఒత్తిడి తగిస్తుందని, టీం వర్క్ ను, సామాజిక అవగాహన శక్తిని, సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకునేటటు వంటి సామర్థ్యాన్నిల పెంపొందిస్తాయని ఆయన తెలిపారు. ఉమ్మడి జిల్లాల బాలికల, బాలుర జట్లను ఎంపిక చేసారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ అహమద్ హుస్సేన్,సెక్రెటరీ జియావుద్దీన్, నారాయణపేట జిల్లా స్కూల్ గేమ్ ఫెడరేషన్ సెక్రటరీ నర్సింలు, నెట్ బాల్ కోచ్ రామ్మోహన్, ఫిజికల్ డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, నర్సింలు, మండల నోడల్ అధికారి శంకర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## పోషక ఆహార వారోత్సవాలు



**వెల్దండ. మేజర్న్యూస్:** మండల పరిధిలోని చెరుకూర్లో మంగళ వారం ఐ.సి.డి.ఎస్ చెరుకూరు సెక్టార్ ఆధ్వర్యంలో పోషకహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా చౌదర్పల్లి, పలుగు తండా నారాయణపూర్. గణ్యాబాగు తండా. సంద్రల గడ్డ తండా. రఘాయి పల్లి తండా. నారాయణ పూర్ తండాల అంగన్వాడి టీచర్లు హాజరై గర్భిణీలకు. తల్లులకు కిషోర బాలికలకు పౌష్టిక ఆహారం పై తగు సూచనలు సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు లక్షమమ్మ, చంద్రకళ. సరోజ. కమల. జ్యోతి. చిన్ని. జ్యోతి. జయకుమరీ. గర్భిణీలు బాలింతలు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

# బోగస్ కేసును ఉపసంహరించుకోవాలి..!

**- పేట ఘటనపై సమగ్ర విచారణ జరిపించాలి - ప్రశాంత పేటలో పోలీసుల చిచ్చు**
**- కేసు ఎత్తేయకపోతే నిరవధిక పట్టణ బంద్ - ప్రముఖ న్యాయవాది నాగురావు నామాజీ**



**నారాయణపేట మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో ఈ నెల 18న రాత్రి జరిగిన ఇరువర్గాల ఘర్షణ విషయంలో పోలీసులు అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారని ప్రముఖ న్యాయవాది బిజెపి రాష్ట్ర క్రమ శిక్షణ సంఘం సభ్యుడు నాగురావు నామాజీ పోలీసుల తీరుపై మండిపడ్డారు. మంగళవారం నారాయణపేట జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ సాక్షాతూ జిల్లా ఎస్పీ, ఐజి అది అనుకోకుండా జరిగిన చిన్నపాటి గొడవ అని ఇరువర్గాలను చెదరగొట్టామని పరిస్థితి ప్రశాంతం అని పేర్కొని ఇప్పుడు యువకుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని అన్నారు. ఈ ఘటనలో అటు ముస్లింలు కానీ ఇటు హిందువులు కానీ ఎలాంటి ఫిర్యాదు చేయకున్నా పోలీసులు అటు 14 ఇటు 14 మందిపై హత్యాయత్నం కేసులు నమోదు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. కానీ పోలీసులు నమోదు చేసిన కేసు ఎఫ్ఐఆర్ చూస్తే పోలీసులకు మతి లేదని పిస్తోందన్నారు. ఎవరు ఫిర్యాదు చేయక పోయిన పోలీసులే కట్టుకథ అల్లి పిసి నక్క రాములు చేత ఫిర్యాదు ఇప్పించుకుని అందులో ఇరువర్గాలకు చెందిన వారు మతకలహాలు సృష్టించేందుకు ప్రయత్నిస్తూ విధులకు అడ్డుతగిలి పోలీసులను చంపాలని రాళ్ళు విదిరారని ఎఫ్ఐఆర్ లో పేర్కొనడం విచిత్రంగా ఉందన్నారు. కానీ పోలీసులకు ఒక రాయి తాకినట్లు కానీ దెబ్బలు తగిలినట్లు పేర్కొనకుండా కేసు నమోదు చేసి హత్యాయత్నం, మారణహోమం అంటూ సెక్షన్లు పెట్టి రెండు మతాల ప్రజలను భయా బ్రాంతులకు గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈలాంటి కేసులు నమోదు చేస్తే నారాయణపేట ప్రజలు భయపడిపోరని స్పష్టం చేశారు. సిఎం.రేవంత్ రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నారాయణపేట జిల్లాలో ప్రజలను రెచ్చగొట్టే విధంగా పోలీసులు వ్యవహరిస్తున్నారని అన్నారు. అంతే కాకుండా ప్రశాంతంగా ఉండే నారాయణపేట పట్టణంలో పోలీసులు రెచ్చగొట్టే విధంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. ఈ బోగస్ కేసును పోలీసులు వెంటనే ఉపసంహరించు కావాలని డిమాండ్ చేశారు. ఎఫ్ఐఆర్ నమోదు చేసిన పోలీసు అధికారిని సస్పెండ్ చేయాలని, సమగ్ర విచారణ జరిపించాలనీ డిమాండ్ చేశారు. కేసు ఉపసంహరించుకోక పోతే తీవ్ర స్థాయిలో హిందూ, ముస్లింలు కలిసి తీవ్ర స్థాయిలో ఉద్యమం చేపడతామని కేసు ఎత్తేసేవరకు నారాయణపేట పట్టణ బంద్ నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో న్యాయవాదీ బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు మదన్, మాజీ కేంద్ర ప్రభుత్వ సహాయ న్యాయవాది రఘువీర్ యాదవ్,జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ నందు నామాజీ మైనార్టీ మోర్చా రాష్ట్ర నాయకుడు మహబూబ్ అలీ పాల్గొన్నారు.

## న్యాస్ పరీక్షకు విద్యార్థులనుసిద్ధం చేయాలి : జిల్లా సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్





**తెలకపల్లి మేజర్ న్యూస్ :** డిసెంబర్ నెలలో నిర్వహించే న్యాస్ పరీక్షలో ఉత్తమ ఫలితాలను సాధించేందుకు విద్యార్థులను సంసిద్ధం చేయాలని నాగర్ కర్నూల్ జిల్లా సెక్టోరల్ అధికారి షర్ఫుద్దీన్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని గౌరెడ్డి పల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆంగ్ల పాఠశాల సముదాయ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ విద్యార్థులలో ఆంగ్ల పదజాల నైపుణ్యాన్ని పెంపొందించాలని మరియు అన్ని పాఠశాలల్లో లిప్ ప్రోగ్రాం పకడ్బందీగా అమలు చేయాలని సూచించారు. అనంతరం అన్ని పాఠశాలలలో ప్రత్యేక అవసరాలు గల పిల్లలను గుర్తించడం మరియు వారిని స్క్రీనింగ్ చేయుటకు ఎన్సీఈఆర్టీ నూతనంగా ప్రవేశపెట్టిన ప్రశస్త్ యాప్ వినియోగం మరియు స్క్రీనింగ్ చేయుటకు సంబంధించిన వివిధ అంశాల పట్ల రిసోర్స్ పర్సన్ పర్సన్ రాజశేఖర్ రావు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ఈ కాంప్లెక్స్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయులు అందరూ కలిసి తమ సొంత ఖర్చులతో 40 కొబ్బరి మొక్కలను పాఠశాల ఆవరణలో నాటారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు సుధాకర్ రెడ్డి, సెక్రటరీలు శివప్రసాద్, రామకృష్ణ మరియు రిసోర్స్ పర్సన్లు రఘురాంరెడ్డి, రాజశేఖర్ రావు మరియు ఐఈఆర్పి రాజవర్ధన్ రెడ్డి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ శ్యాంసుందర్ మరియు ఆయా పాఠశాలల ఆంగ్ల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనుల సమస్యలు పరిష్కరించడానికి కృషి చేస్తా

**- లంబాడీ హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు లావుడియా లక్ష్మణ్ నాయక్**



**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండలంలో ఉన్న గిరిజనులకు అందుబాటులో ఉండి ఏ సమస్య వచ్చినా ప్రభుత్వం దృష్టికి వెళ్లి పరిష్కరించడానికి తమ వంతు కృషి చేస్తానని లంబాడీల హక్కుల పోరాట సమితి మండల అధ్యక్షులు లక్ష్మణ్ నాయక్ తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలో లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షులు రాము నాయక్ ఆధ్వర్యంలో లంబాడి హక్కుల పోరాట సమితి కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు మాట్లాడుతూ, జిల్లాలో ఉన్న గిరిజనులు ఐక్యంగా ఉండి గిరిజన హక్కులను సాధించేవరకు కృషి చేద్దామని ఆయన తెలియజేశారు. ఈనెల 29న జిల్లా కేంద్రంలో లంబాడీల మహా గర్జన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు .ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర అధ్యక్షులు బే ల్య నాయక్ తో పాటు ముఖ్య నాయకులు హాజరవుతున్నారని తెలిపారు. జిల్లాలో ఉన్న గిరిజనులు సమావేశానికి హాజరై విజయవంతం చేయాలని ఆయన కోరారు. అంతకుముందు లంబాడి పోరాట సమితి అధ్యక్షులుగా లావుడియా లక్ష్మణ్ నాయక్ లను కగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో వెంకట్ నాయక్ ,రవి నాయక్, లక్ష్మణ్ నాయక్ ,అఖిల్ నాయక్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## మెడికల్ ఎగ్జిబిషన్ను సందర్శించిన మరికల్ ప్రతిభా హై స్కూల్ విద్యార్థులు

**- ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి**



**మరికల్ మేజర్ న్యూస్:** విద్యార్థులు ఎప్పుడు తరగతి గదిలోనే ఉంటూ పుస్తకాలు చదువుతూ ఉంటే జ్ఞానం రావాలంటే విద్యార్థులకు చాలా కష్టమే అని చెప్పవచ్చు. ఎంతసేపు ఉన్న ఆ పుస్తకాల్లో ఉన్న చదువును బట్టి పట్టడం తప్ప సొంతంగా ఆలోచించే విధంగా చేయదు అనేది నిజం. కాబట్టే పాఠశాలల్లో అప్పుడప్పుడు విహారయాత్రలకు, సైన్స్ ఫెయిర్లకు ఏదైనా ప్రత్యక్షంగా చూడడం అలాంటివి విద్యార్థులను తీసుకొని వెళ్తూ ఉంటారు. అదేవిధంగా మరికల్ మండల కేంద్రంలో ఉన్నటువంటి ప్రతిభ హై స్కూల్ కరస్పాండెంట్ హనుమంత్ రెడ్డి మంగళవారం తమ పాఠశాల విద్యార్థులకు మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలో ఎస్వీఎస్ కళాశాలలో ఏర్పాటుచేసిన మెడికల్ ఎగ్జిబిషన్ కు తమ పాఠశాల విద్యార్థులను తీసుకెళ్లి ఒక చక్కటి అవగాహన కల్పించే విధంగా చేయడం చాలా గొప్ప విషయం. అక్కడ వెళ్లిన విద్యార్థులు మనిషి అవయవాలు, మనిషి యొక్క అస్తిపంజరం, మనిషి మృతదేహం, మనిషికి అకస్మాత్తుగా జరిగే ప్రమాదాల వల్ల జరిగే ఆపరేషన్ విధానం, వాటికి ఉపయోగించే పరికరాలు, విద్యార్థులకు చక్కగా అవగాహన కల్పించారు. మనిషి తల్లి గర్భంలో తొమ్మిది నెలలు ఏ విధంగా అభివృద్ధి చెందుతాడు అనే విషయాన్ని కూడా క్షుణ్ణంగా వివరించారు. అనేక విషయాలను క్షుణ్ణంగా తెలుసుకుని వాళ్ళల్లో ఉండే భయాన్ని కూడా కొంతవరకు తగ్గించుకునే విధంగా ఈ కార్యక్రమం బోధపడిందని విద్యార్థులు తమ అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో వాళ్లకు ఈ యొక్క అవగాహన చాలావరకు ఉపయోగపడుతుందని విద్యార్థులు భావించారు. ఇలా పాఠశాలలో యజమాన్యం విద్యార్థులకు ఇలాంటివి చూపించడం చాలా మంచిదని విద్యార్థుల తల్లిదండ్రులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ హనుమంత్ రెడ్డి, మరియు ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## స్పాట్ బిల్లర్ కుటుంబానికి అర్థిక సహాయం అందజేత



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ సెక్షన్ పరిధిలో స్పాట్ బిల్లర్ గా విధులు నిర్వహిస్తున్న అంబ్రెష్ సోమవారం అనారోగ్య కారణాలతో మృతి చెందటం వలన తోటి రాష్ట్ర మీటర్ రిడర్స్ అందరు కలిసి 20700 అర్థిక సహాయాన్ని అంబ్రెష్ భార్య కుమారుని అందజేయడం జరిగింది.భవిష్యత్ లో ఆ కుటుంబానికి మీటర్ రిడర్స్ అందరూ అన్ని వేళల చేయూతని అందివడానికి ముందువుంటాం అని భరోసా ఇవ్వడం జరిగింది.ఈకార్యక్రమంలో మక్తల్ మీటర్ రిడర్స్ రాము రాకేష్, ఆనంద్, తమ్మప్ప, బలరాం, అనిల్, సతీష్, అసన్ పాషా తదితరులు పాల్గొన్నారు.

## ఆరోగ్య పరిరక్షణకు పోషక పదార్థాలు అవసరం : సిడిపిఓ




**వంగూరు మేజర్ న్యూస్ :** ఆరోగ్య పరిరక్షణకు పోషక పదార్థాలు అవసరమని సిడిపిఓ భాగ్యమ్మ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని 5వ అంగన్వాడి కేంద్రంలో మండల స్థాయి పోషణ అభియాన్ మాసోత్సవ వారోత్సవాలను నిర్వహించారు. ఈ సందర్భంగా సిడిపిఓ మాట్లాడుతూ మహిళలకు పోషకాలు ఎంతో అవసరమని అన్నారు. అంగన్వాడీ కేంద్రంలో లభించే పౌష్టికాహారము చిరుధాన్యాల వలన గర్భిణీ స్త్రీలు బాలింతలు కిశోర బాలికలకు కలిగే ప్రయోజనాల గురించి అవగాహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సి హెచ్ ఓ సుధాకర్ హెల్త్ సూపర్వైజర్ వెంకట్ రాములు అంగన్వాడి సూపర్వైజర్లు దేవమ్మ శ్రీ మతమ్మ అంగన్వాడీ టీచర్లు ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## పౌష్టికాహారం కిట్ల పంపిణీ.




**అచ్చంపేట మేజర్ న్యూస్ :** అచ్చంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో ఆరోగ్య సిబ్బంది మంగళవారం డాక్టర్ తారా సింగ్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం లో భాగంగా పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ తారా సింగ్ మాట్లాడుతూ హెల్త్ సిబ్బంది సమన్వయంతో పనిచేసే టిబి ముక్త్ నగర్ కర్నూల్ గా మార్చాలని సూచించారు. అనంతరం టిబి వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్య ఆరోగ్య సిబ్బంది టీబీ వ్యాధిగ్రస్తులు తదితరులు పాల్గొన్నారు.

## మేఘాన్నఅభయ హస్తం ద్వారా నిరుపేద రూ 5 వేల ఆర్థిక సహాయం



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి మున్సిపాలిటీ పరిధిలోని ఆరో వార్డులో స్మశాన వాటిక రోడ్డు మీనిగా పెంటన్న వయస్సు 85 సంవత్సరములు అనే నిరుపేద వృద్ధుడు ఆదివారం రాత్రి అనారోగ్య కారణాలతో మరణించాడు. ఈ విషయాన్ని స్థానిక కాంగ్రెస్ నాయకుడు వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ మీడియా సెల్ కన్వీనర్ నందిమల్ల చంద్రమౌళి ఎంఎల్ఏ మెగా రెడ్డి దృష్టికి తీసుకువెళ్లగా వారు వెంటనే స్పందించి పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చీర్ల చందర్ గారి ద్వారా 5000 రూపాయను పంపించగా నందిమల్ల చంద్రమౌళి మృతుని కుటుంబ సభ్యులకు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు పెద్దమనిషి గాడిదల మన్యం యువకులు షేక్ లడ్డు రమేష్ నందిమల్ల నిఖిల్ చంద్ర గోకం కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## మేఘన్న అభయస్తం భరోసా మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో రామ టాకీస్ దగ్గర 22 వ వార్డు లో మరణించిన కొనోజ్ రామచారి కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి వారి కుటుంబానికి అండగా ఉంటా నని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కొన్నోజ్ రామ చారి అనారోగ్యం బాగు లేక మంగళవారం మరణించడం జరిగింది స్థానిక కౌన్సిలర్ చీర్ల సత్యం సాగర్ నందిమల్ల భువనేశ్వరి శ్యామ్ వనపర్తి %మీూా% తూడి మేఘా రెడ్డి కి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు వనపర్తి పట్టణ అధ్యక్షులు చీర్ల విజయ చందర్ , ద్వారా ఆర్థిక సాయం అందజేయడం జరిగింది ఆర్థిక సాయం అందించిన వారిలో వనపర్తి మున్సిపల్ వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, టిపిసిసి వనపర్తి అసెంబ్లీ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ద్యారపోగు వెంకటేష్, రఘు యాదవ్, రమేష్, వెంకటేష్, రాజు, అందరు కలిసి మరణించిన కొన్నోజ్ రామచారి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

## బీసీ కులగణన మార్చ్ కరపత్రాన్ని విడుదల చేసిన బీసీ సంఘం నాయకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** సెప్టెంబర్ 25న హైదరాబాదులో జరుగు బిసి కుల గణన మార్చ్ మహా ర్యాలీ కరపత్రాలను విడుదల చేసిన వనపర్తి జిల్లా బి సీ సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా బీసీ సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ భీమన్న నాయుడు జిల్లా ఉపాధ్యక్షులు తిరుపతయ్య గౌడ్ జిల్లా బీసీ సంఘం యువజన అధ్యక్షుడు బాలరాజ్ గౌడ్ బి సి సంఘం నాయకుడు శరత్, నరేందర్, శ్రీనివాసులు, సురేందర్ గౌడ్, తెలుగు శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అందుకున్న మండలవాసి కాళ్ళ మహేష్



**రేవల్లి మేజర్ న్యూస్ :** ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్ ఫౌండర్ మాస్టర్ మోటివేటర్ గంప నాగేశ్వరరావు ఆధ్వర్యంలో 45 రోజుల పాటు ఆన్లైన్లో ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ క్లాసులు విని, ట్రైనర్ గా ఎంపిక కాగా, హైదరాబాదులోని మినర్వాగ్రాండ్ హెూటల్ లో రెండు రోజులపాటు అఫ్లైన్ ట్రైనింగ్ లో అటెండ్ అయ్యి అక్కడ అద్భుతమైన పర్ఫామెన్స్ తో మంగళవారం కె.వి ప్రదీప్, స్ఫూర్తి ఫౌండర్ శ్యామ్ రాథోడ్ ప్రముఖుల చే ట్రైనర్ గా, మోటివేషనల్ స్పీకర్ గా కాళ్ల మహేష్ ఇంపాక్ట్ ఇంటర్నేషనల్ సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. ఈ యొక్క ట్రైన్ ది ట్రైనర్ వర్క్ షాప్ లో స్పీకర్ అండ్ మోటివేషనల్ ట్రైనర్ శ్రీనివాస్ పెరుమాండ్ల అదేవిధంగా 170 బ్యాచ్ ఇన్చార్జెస్ పర్వీన్, విశ్వశ్రీ 170 బ్యాచ్ మెంటర్స్ పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికిఆర్థిక సహాయం చేసిన గ్రామ అధ్యక్షుడు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం మున్నూరు గ్రామానికి చెందిన వంగూరు సింగోటం అనారోగ్యంతో మృతి చెందడంతో ఆ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు దీరు మల్లు యాదవ్ పరామర్శించి కుటుంబానికి 5000 రూపాయలను ఆర్థిక సాయం కింద అందజేశారు ఆ కుటుంబాన్ని పరామర్శించి ధైర్యం చెప్పి ఓదార్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కార్యకర్తలు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## గృహాల ముందు పరిశుభ్రంగా ఉంచుకోండి



**అలంపూర్ మేజర్ న్యూస్:** ప్రతి ఒక్కరు తమ తమ యొక్క గృహాల ముందు పరిశుభ్రంగా ఉంచుకొని ఆరోగ్యాలను కాపాడుకోవాలని ఆలంపూర్ ఎంపీఓ మరియు ఇన్చార్జి ఎంపీడీవో పద్మావతి అన్నారు. మంగళవారం రోజు మండల పరిధిలోని బుక్కాపురం గ్రామంలో ఎంపీడీవో ప్రతి ఇంటింటికి సేవలో భాగంగా ఇళ్ళ ముందు గ్రామంలో ఎలాంటి చెత్తాచెదారం లేకుండా శుభ్రంగా ఉంచుకోవాలని ప్రజలకు ఎంపీడీవో సూచించారు. బుక్కాపురం గ్రామంలో ప్రతి వీధి వీధిలో తిరుగుతూ గ్రామస్తుల చేత రాజకీయ నాయకుల చేత ఆవేర్ నేస్ ప్రోగ్రాం నిర్వహించి గ్రామంలో ఇలాంటి చెత్త చేదారని ఉండకుండా డ్రైనేజీని ఇప్పటికప్పుడు శుభ్రం చేసుకున్న విధంగా ప్రజలు ప్రతి ఒక్కరు సహకరించాలని ఆమె గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అంగన్వాడి టీచర్స్ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## యుద్ధనౌక గద్దర్ అన్న విగ్రహ ఆవిష్కరణ గోడపత్రిక విడుదల



**అమ్రాబాద్ మేజర్న్యూస్:** ప్రపంచ సంస్కృతిక విప్లవకారుడు ప్రజాయుద్ధ నౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ గోడ పత్రికను మన్ననూర్ అంబేద్కర్ విగ్రహం ముందు మంగళవారం నాడు విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ పసునూరి రవీందర్ మాట్లాడుతూ అక్టోబర్ 5వ తారీకు మన్ననూరులో ప్రజా యుద్ద నౌక గద్దర్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమం ఉంటుందన్నారు. స్థానిక శాసన సభ్యులు డాక్టర్ వంశీకృష్ణ, నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి, ప్రొఫెసర్ కంచి ఐలయ్య, జాతీయ దళిత ఉద్యమ నాయకులు జె బీ రాజు,ప్రజా విమలక్క, సీనియర్ జర్నలిస్టు పాశంయాదగిరి, కొల్లూరు సత్తయ్య తదితరులు రానున్నారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమం లో కొల్లూరి భరత్, యురేనియం వ్యతిరేక జేఏసీ కన్వీనర్ నాసరయ్య, అంబేత్కర్ సంఘం మండల అధ్యక్షులు ఎల్లాస్వామి,నల్లమ ఉద్యమ నాయకులు యాదయ్య, విజయ్ మోహన్, పండు, నాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ సంస్థల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానానికి విచ్చేయండి



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** ఈనెల 29వ తేదీన జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ప్రైవేటు సంస్థల ఉత్తమ ఉపాధ్యాయుల సన్మానం జరుగుతున్నందున మంగళవారం రోజు అలంపూర్ ఎమ్మెల్యే విజయనగరం జోగులాంబ గద్వాల జిల్లా ప్రైవేటు సంస్థల ఉపాధ్యాయులు కలిసి ఎమ్మెల్యేని ఆహ్వానించారు. ఈ సందర్భంగా ప్రైవేట్ సంస్థల ఉపాధ్యాయులు మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ఆయా ప్రైవేటు పాఠశాలలో విద్యను అందించే ఉపాధ్యాయులను ఉత్తమ ఉపాధ్యాయులుగా ఎంపిక చేయడం జరిగిందని అట్టి ఉపాధ్యాయులకు ఈనెల 29వ తేదీన జిల్లా కేంద్రంలో ప్రవేటు సంస్థల పాఠశాలల ఆధ్వర్యంలో సన్మానించడం జరుగుతుందని ప్రత్యేకంగా ఆలంపూర్ ఎమ్మెల్యేని కర్నూల్ లోని ఎమ్మెల్సీ చల్లా వెంకటరామిరెడ్డి బంగ్లాలో మర్యాదపూర్వకంగా కలిసి ప్రవేటు సంస్థల ఉపాధ్యాయులు ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో అలంపూర్ గురుదేవ పాఠశాల పరాస్పాండెంట్ నంద కుమార్ ,బాబయ్య నాయుడు, అలంపూర్ చౌరస్తా విశ్వభారతి కరస్పాండెంట్ మురలీధర్ రెడ్డి,వైన్ భాష,రమేష్, బీచుపల్లి,తదితరులు పాల్గొన్నారు.

## పడకేసిన పారిశుధ్యం పట్టించుకోని ప్రభుత్వం
## -బిజెపి మండల ఉపాధ్యక్షుడు అంజి



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** గ్రామాల్లో సర్పంచుల పదవీకాలం ముగిసి ఇప్పటికే 8 నెలలు గడుస్తున్నా గ్రామాల్లో ఎక్కడ చూసినా అక్కడే చెత్త చెదరంతో నిండిపోయింది కనీసం గ్రామాలలో మురుగు నీళ్ళు డ్రైనేజీ తీసే పరిస్థితి లేక ప్రజలు రోగాల భారిన పడుతున్న ప్రాణాలు పోతున్నా ప్రభుత్వం కనీసం గ్రామాలలో ఏం జరుగుతుంది ఎలా ఉంది అని చూసే అధికారి కూడా కరువైంద నీ మండల బిజెపి ఉపాధ్యక్షుడు మాజీ ఎంపిటిసి అంజి ప్రకటనలో తెలిపారు. ఆయన మాట్లాడుతూ గ్రామ స్పెషల్ ఆఫీసర్లను గ్రామ సమస్యలు అడిగితే పంచాయతీలలో నిధులు లేవు ఏమి చేయలేం అంటూ దాటవేస్తున్నారని అయన ఆగ్రహం వ్యక్తం చేశారు ప్రభుత్వం మాత్రం ప్రజాపాలన అంటూ ప్రజలను రైతులను నట్టేట ముంచిన ఘనత కాంగ్రెస్ పార్టీదే అన్నారు వర్షాకాలం ముగిసిన రైతుబంధు వేయలేదు రైతు రుణమాఫీ కూడా పూర్తి చేయలేదన్నారు రైతుల ఉసురు తగిలే రోజులు కాంగ్రెస్ ప్రభుత్వాన్ని దగ్గర్లోనే ఉన్నాయన్నారు అంతేకాకుండా రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీలకు బడ్జెట్ కేటాయించి గ్రామపంచాయతీలను అభివృద్ధి బాటలో నడిపించాలని ఆయన డిమాండు చేశారు.

## అంబేద్కర్ చిత్రపటాన్ని చింపిన ఎమ్మెల్యేను అరెస్టు చేయాలి



**అమ్రాబాద్ మేజర్ న్యూస్ :** భరత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి డా క్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌ని అవమానించిన ఎమ్మెల్యే. ఏలూరు జిల్లా ఉండి నియోజకవర్గం ఎమ్మెల్యే రఘురామకృష్ణరాజ. పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ పెట్టాలని అమ్రాబాద్ మండల కేంద్రంలో అంబేద్కర్ సంఘం నాయకులు డిమాండ్ చేశారు మరియు దిష్టిబొమ్మ దహనం చేయడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు జక్క బాలకృష్ణ గోరటి హరిచంద్ర మండలి అంజి శివకుమార్ సామ అనిల్ అబ్దుల్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## ఎస్ఐకి వాల్మీకుల సన్మానం



**ఆలంపూర్ మేజర్ న్యూస్:** అలంపూర్ నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకట స్వామికి మంగళవారం రోజు వాల్మీకుల సంఘం నాయకులు ఆలయ మాజీ చైర్మన్ చిన్న కృష్ణయ్య ఘనంగా శాలువాతో సన్మానించి స్వీట్లనా అందజేశారు. నూతన ఎస్సైగా బాధ్యతలు చేపట్టిన వెంకట స్వామికి ఆలంపూర్ మండలంలో అందరితో కలిసి మెలిసి ప్రజలకు పోలీసులు స్నేహపూర్వకంగా ఉండేటట్లు అలాగే పోలీస్ స్టేషన్కు వచ్చే ప్రతి ఫిర్యాదుదారులతో కలిసిమెలిసి ఉండే విధంగా అందరూ సహకరించే విధంగా ఉండాలని వాల్మీకి సంఘం నాయకులు కోరారు. ఈ సందర్భంగా వాల్మీకి బోయ పట్టణ అధ్యక్షుడు శేషన్న మాట్లాడుతూ సమాజంలో మంచి మార్గంలో పోవడానికి యువకులకు అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయాలని ఎస్ఐ ని కోరారు. ఈ కార్యక్రమంలో వాల్మీకులు రమేష్ ,సంజీవ నాయుడు ,మద్దిలేటి ,తదితరులు ఉన్నారు.

## సిఈఐఆర్ ద్వారా మొబైల్ ఫోన్లు అందజేత : ఎస్పీ




**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** మొబైల్ ఫోన్ పోయిన వెంటనే సంబంధిత పోలీస్ స్టేషన్లో కానీ సీఈఐఆర్ వెబ్ పోర్టల్ లో కానీ ఫిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ యోగేష్ తెలిపారు. మంగళవారం రోజు జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో నందు గత రెండు నెలల్లో జిల్లా వ్యాప్తంగా వివిధ పోలీస్ స్టేషన్లో పరిధిలో మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న 25 మంది బాధితుల మొబైల్ ఫోన్లను కనిపెట్టి తిరిగి జిల్లా ఎస్పీ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. మొత్తం 25 మొబైల్ ఫోన్లను రికవరీ చేయడం జరిగింది వాటి విలువ సుమారు 4.50 లక్షల రూపాయలు ఉంటుందని తెలిపారు. మొబైల్ ఫోన్లను బాధితులకు మంగళవారం రోజు అప్పగించడం జరిగింది అందుకున్న బాధితులు జిల్లా ఎస్పీకి కృతజ్ఞతలు తెలియజేస్తూ సంతోషాన్ని వ్యక్తం చేశారు. మొత్తం 25 ఫోన్ లను నూతన టెక్నాలజీ ఐటి కోర్ నుండి ట్రేస్ చేసి పట్టుకోవడం జరిగింది అందుకు ఐటి కోర్ ఎస్సై సునీత కానిస్టేబుల్ రమేష్ ను ఎస్పీ గారు అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి ఎన్ లింగయ్య, మహేష్, సిఐ లు ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

## దేవరకద్రలో రైల్వే గేట్ అండర్ బ్రిడ్జి శాశ్వత పరిష్కారం కోసం కృషి చేస్తాం

### - మహబూబ్నగర్ జిల్లా ఎంపీ డీకే అరుణ



**దేవరకద్ర, మేజర్ న్యూస్:** దేవరకద్ర మండల కేంద్రంలో రైల్వే అండర్ బ్రిడ్జిను సాధ్యమనంత తొందరగా సమస్యను పరిష్కరిస్తానని మహబూబ్నగర్ ఎంపీ డీకే అరుణ అన్నారు. మంగళవారం దేవరకద్ర మండల కేంద్రంలో బిజెపి సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మహబూబ్నగర్ పార్లమెంట్ సభ్యురాలు డీకే అరుణ పర్యటించి, దేవరకద్రలో మూసివేసిన రైల్వే గేట్ ను, నియోజకవర్గ బిజెపి ఇంచార్జ్ కొండ ప్రశాంత్ రెడ్డి, దేవరకద్ర వ్యాపారస్తులతో కలిసి పరిశీలించారు. దేవరకద్రలోని ప్రభుత్వ కార్యాలయాల ఉద్యోగులు, ఇతర పనుల కోసం కూలీలు, సామాన్య ప్రజలు ,నిత్యం రాకపోకలు సాగిస్తుంటారని, గత కొన్నేళ్లుగా స్థానిక ప్రజలు రైల్వే గేట్ దాటేందుకు చాలా ఇబ్బందులు పడుతున్నారని ఎంపి డీకే అరుణ కు వివరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైల్వే గేట్ మూసి వేయడం వల్ల స్థానిక ప్రజలకు రాకపోకలకు ఇబ్బంది కావడం వల్ల, రైల్వే అండర్ బ్రిడ్జి కోసం ప్రజల నుండి విజ్ఞప్తులు స్వీకరించి, రైల్వే శాఖకు తెలియజేసి, అండర్ బ్రిడ్జి నిర్మాణానికి తప్పకుండా కృషి చేస్తానని,స్థానికుల ఇబ్బందులను రైల్వే శాఖ అధికారుల దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరగా దేవరకద్ర రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మాణం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దేవరకద్ర నియోజకవర్గ బిజెపి ఇన్చార్జ్ కొండా ప్రశాంత్ రెడ్డి, బిజెపి జిల్లా కార్యదర్శి కొత్తకాపు నారాయణరెడ్డి.మండల అధ్యక్షులు కృష్ణంరాజు, ఓబిసి కార్యవర్గ సభ్యులు దేవన్నసాగర్, ప్రధాన కార్యదర్శి రాచాల రాజు, కృష్ణయ్య ,గోపాల్ ,హొటల్ అంజి, నాగిరెడ్డి,స్థానిక వ్యాపారస్తులు హరికాంత్, గ్రామస్తులు, వివిధ మండలాల నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చెంచుల అభ్యున్నతికి కృషి జరగాలి

### - చెంచులకు ఆధార్‌లు, రేషన్ కార్డులు, కుల, జనన, ధృవీకరణ, పత్రాలు జారీ చెయ్యాలి
### - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్,మేజర్ న్యూస్:** జిల్లాలో పీవీటీజీ (పర్టికులర్లీ వల్నరబుల్ ట్రైబల్ గ్రూప్స్)గా గుర్తింపబడిన చెంచులకు ప్రధానమంత్రి జన్‌మన్ కార్యక్రమం ద్వారా వసతులు కల్పించాలని అధికారులను నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని సమావేశ మందిరంలో పీఎం జన్మన్ జన జాతి ఆదివాసి న్యాయ మహా అభియాన్ పథకంపై పిఓఐటీడీఏ రోహిత్ గోపిడి తో కలిసి సంబంధిత శాఖల అధికారులతో అంశాల వారీగా సమీక్షా సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఇప్పటివరకు చెంచుపెంటల్లో జరిగిన పనులను జరగాల్సిన పనులపై అంశాల శాఖల వారీగా అధికారులను జిల్లా కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. నాగర్ కర్నూలు జిల్లాలోని 8 మండలాల్లోని 88 ఆదివాసి చెంచు పెంటల ప్రాంతాల్లో జీవిస్తున్న 8772 మంది చెంచులకు ప్రధానమంత్రి జన్ మన్ పథకం ద్వారా 11 రకాల మౌలిక వసతులు అందేలా చూడలన్నారు. చెంచు ప్రజలందరికీ ఆధార్ కార్డులను రానున్న వారం రోజుల్లో అందించాలని ఆదేశించారు. చెంచుల నివాస ప్రాంతాల్లో ఇప్పటికే మంజూరైన 890 ఇళ్ళు, రోడ్లు వసతి, నివాసాలకు, తాగు నీటి సరఫరా, మొబైల్ మెడికల్ యూనిట్లు, అంగన్‌వాడీ సెంటర్లు, అన్ని పెంటల్లో విద్యుత్ కనెక్షన్లు పూర్తి చేయాలని ఆదేశించారు. పథకాలు అందించడంలో ఇబ్బందులు లేకుండా గుర్తింపు కార్డులు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలన్నారు. వారంలోగా అందరికీ జనన ధృవీకరణ సర్టిఫికెట్లు, ఆధార్ కార్డులు -ఆయుష్మాన్ భారత్ కార్డులు, కిసాన్ క్రెడిట్ కార్డు, అందించాలన్నారు. రాజీవ్ ఆరోగ్యశ్రీ అధికారులు ఆయుష్మాన్ భారత్ కార్డులను సర్వే ఫారమ్‌ల ఆధారంగా చెంచు సభ్యుల జాబితాను తయారు చేసి అందరికీ జారీ అయ్యేలా చూడాలని వైద్య ఆరోగ్యశాఖను కలెక్టర్ ఆదేశించారు. చెంచులకు ఎవరికైతే బ్యాంకు ఖాతాలు లేవో వారందరికీ జన్ దన్ బ్యాంక్ అకౌంట్లును ప్రతి ఒక్కరికి ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను ఆదేశించారు. పట్టా కలిగి ఉన్న కుటుంబ భూ యజమాని మరణిస్తే వారి కుటుంబ వారసులకు భూ బదలాయింపులను నిరంతర ప్రక్రియగా కొనసాగించాలని కలెక్టర్ రెవిన్యూ శాఖను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ జి వి రమేష్, పిడి డిఆర్డిఏ చిన్న ఓబులేష్, జిల్లా పంచాయతీ అధికారి రామ్మోహన్రావు, అచ్చంపేట కొల్లాపూర్ ఆర్డీవోలు మాధవి, నాగరాజు వివిధ శాఖల జిల్లా అధికారులు 8 మండలాల ఎంపీడీవోలు తహసీల్దారులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థి చైతన్యంలో పిడిఎస్‌యూ కీలక పాత్ర

### : పిడిఎస్యు ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షులు యం.కాళేశ్వర్ ఉద్ఘాటన




**మహబూబ్‌నగర్ మేజర్ న్యూస్ :** విద్యార్థులను సామాజిక రాజకీయంగా పురోభివృద్ధి వైపు చైతన్యవంతం చేయడంలో పిడిస్ యు 50 ఏళ్ల కాలంలో కీలకపాత్ర వహించిందని పిడిఎస్యు ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా మాజీ అధ్యక్షులు ఎం. కాళేశ్వర్ ఉద్ఘటించారు. పిడిఎస్ యు ఏర్పడి 50యేండ్లు అవుతున్న సందర్భంగా మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలో ఈ పి డి ఎస్ యు పూర్వ విద్యార్థులు మరియు ప్రస్తుత పిడిఎస్యు నాయకత్వం ఆధ్వర్యంలో మంగళవారం ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి విజన్ కన్వెన్షనల్ హాల్ వరకు విద్యార్థి మహా ప్రదర్శన నిర్వహించారు.సభకు పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు మారుతి అధ్యక్షతన నిర్వహించారు. ఎం కాళేశ్వర్ పి అరుణ్ కుమార్ పిడిఎస్ యు మాజీ జిల్లా అధ్యక్షులు, సిహెచ్ రామచందర్ సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ జిల్లా కార్యదర్శి బి రాము ఏఐపి కేస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ,దోపిడీ వర్గానికి సహాయపడుతూ కులం మతం , స్త్రీ,పురుష అసమానతలను నిరంతరం కాపాడుతున్న విద్యా వ్యవస్థ అశాస్త్రీయమైనదని దీనిని వ్యతిరేకిస్తూ, శ్రామిక వర్గానికి ఉపయోగపడే సైన్సును ముందుకు తీసుకెళ్లే శాస్త్రీయ విద్యా విధానం కావాలని పోరాడుతున్నదని అన్నారు. ప్రతి అంశాల్లో విద్యార్థి ప్రశ్నించాలని ప్రతి వ్యక్తి ఎందుకు, ఏమిటి, ఎలా అనే ప్రశ్నించే చైతన్యాన్ని పిడి ఎస్ యూ నేర్పిందని అని అన్నారు. ప్రజలను అనేక రకాలుగా మోసగించిన రాజకీయాలను పసిగడుతుందని అన్నారు. డబ్బులు ఉన్నవారికి ఒక విద్య లేని వారికి ఇంకో విద్య కాకుండా అందరికీ ఒకే విద్యా విధానం ఉండాలని కొట్లాడుతుందని అన్నారు. ఆ క్రమంలోనే పిడిఎస్ యూ నాయకులు జార్జి రెడ్డి, జంపాల చంద్రశేఖర్ ప్రసాద్, చేరాలు, కోల శంకర్, శ్రీపాద శ్రీహరి అమరులయ్యారని అన్నారు. ఉమ్మడి మహబూబ్నగర్ జిల్లా ప్రధాన కార్యదర్శి బాధ్యతలు నిర్వహించిన సిహెచ్ వెంకటేశ్ అమరులయ్యారని అన్నారు. వీరి బాటలో పిడిఎస్యు నిరంతరం ప్రయాణిస్తుందని నేటి ప్రతి విద్యార్థి పిడిఎస్ యూ లో పయనించాలని అన్నారు. ఈ ప్రదర్శన, బహిరంగ సభలో, పిడిఎస్యు మాజీ నాయకులు వెంకటేశ్వర్ రెడ్డి, దేవేందర్, అంబదాస్, బోయిన్పల్లి రాము, గణేష్, వెంకటేష్,శరణప్ప, వెంకట్, టి.విజయ, చంద్రాములు, గణేష్ జీవన్,ఐ ఎఫ్ టి యు రాష్ట్ర సహాయ కార్యదర్శి సి.వెంకటేష్ పిడిఎస్యు ప్రధాన కార్యదర్శి సీతారాములు, రాష్ట్ర కార్యదర్శి సాయికుమార్ రాష్ట్ర నాయకులు హరీష్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్యు నాయకులు మధు, సంజీవ్, శివకుమార్, శ్రీకాంత్, హర్షవర్ధన్, బాలు, జీవన్, రాజు, శివ పాల్గొన్నారు.

## క్షేత్రస్థాయి పర్యటనకు బయలుదేరిన సోషల్ వర్క్ విద్యార్థులు. : డా. బండి పర్వాతాలు



**మహబూబ్ నగర్ పియు మేజర్ న్యూస్ :** పాలమూరు యూనివర్సిటీ సోషల్ వర్క్ విభాగం విద్యార్థులు మరియు రోషిని నిలయ స్కూల్ ఆఫ్ సోషల్ వర్క్, మంగళూరు వారి సహకారంతో మంగళూరులోని వివిధ స్వచ్ఛంద సంస్థల కార్యక్రమాలను, అడ్మినిస్ట్రేషన్ ని, సంక్షేమ పథకాలని వారి కోర్సులో భాగంగా పరిశీలనకు మంళవారం బయలుదేరారు. విష్యావిద్యాలయం మరియు ఇతర విష్యావిద్యాలయాల శాఖ పాఠ్యంశం, బోధన పద్ధతులు, ఔట్ రీచ్ కార్యక్రమాలను తెలుసుకోవటం, నూతన పద్ధతులను పరిశీలన యాత్ర యొక్క ముఖ్యఉద్దేశం అని నిర్వాహకులు అన్నారు. ఈ యొక్క టూర్ ప్రోగ్రాం 24 సెప్టెంబర్ నుండి 3 తేది అక్టోబర్ వరకు కొనసాగనంది. ఎనిమిది రోజుల విజ్ఞాన యాత్రలో ముఖ్యమైన సంస్థలైనటువంటి రోషిని నిలయ కాలేజ్ ఆఫ్ సోషల్ వర్క్, మంగళూర్ యూనివర్సిటీ, డి అడిక్షన్ సెంటర్స్, ఓం ఫర్ ఏజ్డ్ వివిధ ముఖ్యమైన సంస్థలను సందర్శిస్తారు. ఈ యొక్క ప్రోగ్రాం డాక్టర్ బండి పర్వతాలు విభాగధిపతి సోషల్ వర్క్ విభాగం మరియు శ్రీమతి మాధురి మోహన్ ఆధ్వర్యంలో కొనసాగుతుంది. ఈ యొక్క కార్యక్రమానికి సహాయసహకారం ఇచ్చినటువంటి యూనివర్సిటీ అధికారులు ఎం డి నదిమ్ ,ఐఏఎస్ ఇంచార్జి ఉపాకులపతి, డాక్టర్ మధుసూదన్ రెడ్డి రిజిస్ట్రార్, డాక్టర్ చంద్రకిరణ్ ప్రిన్సిపాల్ , అధ్యాపకులు, విద్యార్థులు కృతజ్ఞతలు తెలిపారు.

## బాధ్యతలు స్వీకరించిన నూతన తహసీల్దార్



**నవాబుపేట్ మేజర్‌న్యూస్:** నవాబుపేట్ మండల నూతన తహసిల్దార్ గా శ్రీనివాసులు మంగళవారం బాధ్యతలు స్వీకరించారు గతంలో నవాబుపేట్ తహసిల్దార్ గావిధులు నిర్వహించిన నాన్య నాయక్ బదిలీ కాగా గతంలో దేవరకద్ర తహసిల్దార్ గావిధులు నిర్వహించిన శ్రీనివాసులు బదిలీపై ఇక్కడికి వచ్చారు ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకునిరంతరం అందుబాటులో ఉంటూ రెవిన్యూ పరమైన సమస్యలను సమర్థవంతంగా పరిష్కరించేందుకు తనవంతుకృషిచేస్తానని చెప్పారు.

## మత్తుకు అలవాటు పడవద్దు : డా. రాజశేఖర్



**వీపనగండ్ల. మేజర్ న్యూస్ :** గ్రామాలలో ప్రజలు మత్తు పదార్థాలకు అలవాటు పడి చిన్న వయస్సులోనే అనారోగ్యం బారిన పడి ప్రాణాల మీదికి తెచ్చుకోవడం చూస్తూనే ఉన్నామని పిఎచ్ సి డాక్టర్ రాజశేఖర్ అన్నారు. సోమవారం మండలంలోని కల్వరాల గ్రామంలో పొగాకు. మాధకద్రవ్యల వాడకం పట్ల ప్రజలకు సంభవించే రోగాల పట్ల జడ్పీహెచ్ స్ పాఠశాల విద్యార్థులకు అవగాహనా కల్పించారు. విద్యార్థులు తమ తల్లిదండ్రులకు మత్తు పదార్థాలు తీసుకోవడం వల్ల కలిగే అనర్థాలను తెలిజేసి మత్తు పదార్థాలకు దూరంగా ఉండేలా చూడాలని సూచించారు. అదేవిధంగా సిజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తప్పనిసరి అన్నారు. కార్యక్రమంలో పాఠశాల ఎచ్ఎం. ఏఎన్ఎం. అంగన్వాడీ. ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## విజయవంతంగా ముగిసిన వ్యాసరచన పోటీలు

### - జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ శివ శంకర్



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్వేరోస్ మరియు విస్డం లీగ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించిన వ్యాసరచన పోటీలు విజయవంతంగా ముగిసాయి. ఈ సందర్భంగా నాగర్ కర్నూల్ జిల్లా ప్రధాన కార్యదర్శి రెడ్డపాకుల శివశంకర్ మాట్లాడుతూ రానున్న మహాత్మా గాంధీ 155వ జయంతి ఉత్సవాలు పురస్కరించుకొని ఈ వ్యాసరచన పోటీలు నిర్వహించామని,ఈ పోటీలో పోటీలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేయనున్నట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ సెక్రెటరీ సంపత్ కుమార్,మబ్బు రాము,భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పండిత్ దిన దయాల్ ఉపాధ్యాయ జయంతి వేడుకలు

**ధన్వాడ మేజర్ న్యూస్:** ఉదయం 10 గంటల 30 నిమిషాలకు పండిత్ దిన దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా కార్యక్రమ ధన్వాడ గ్రామము మండల కేంద్రంలో నిర్వహించబడును కావున జిల్లా బిజెపి రాష్ట్ర నాయకులు జిల్లా మండల పదాధికారులు ప్రజాప్రతినిధులు భూత అధ్యక్షులు బిజెపి కార్యకర్తలు అందరికి కార్యక్రమాన్ని జయప్రదం చేయగలరని మాకం సురేందర్ ధన్వాడ బిజెపి మండల అధ్యక్షులు తెలిపారు.

## పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్ష కార్యదర్శులకు ఘన సన్మానం

**పాలమూరు మేజర్‌న్యూస్:** పిఆర్‌టియుటిఎస్ భూత్పూర్ మండల నూతన కార్యవర్గానికి ఆ మండలం ఉపాధ్యాయులు అభినందనలు శుభాకాంక్షలు తెలియజేశారు. మంగళవారం బూత్పూర్ స్కూల్ కాంప్లెక్స్ సమావేశం విరామ సమయంలో పిఆర్‌టియుటిఎస్ మండల అధ్యక్షులు బాలరాజ్ ప్రధాన కార్యదర్శి పి కృష్ణయ్య కార్యదర్శి ఆంజనేయులు జిల్లా ఉపాధ్యక్షులుగా నరేందర్ లను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ మాపై ఉంచిన ఈ బాధ్యతను సజావుగా నిర్వర్తించేందుకు శాయశక్తుల కృషి చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు ఆనందమ్మ, ఎల్కిచర్ల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు లావణ్య, సంఘ రాష్ట్ర ఉపాధ్యక్షులు భూత్పూర్ స్కూల్ కాంప్లెక్స్ కార్యదర్శి కొప్పోలు యాదయ్య, రాంబాబు దస్తయ్య శశిధర్ శివశంకర్ నారాయణమ్మ బాలాజి సునీత రేఖా ఇతర ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు రాణి యశోద రాఘవేందర్ బాల్ రెడ్డి మండల ఉపాధ్యాయులు సంఖ్యలో పాల్గొన్నారు.

# 28న జరిగే లోక్ అదాలత్ విజయవంతం చేయాలి..

### - అబ్దుల్ రఫీ జిల్లా ప్రధాన న్యాయమూర్తి



**నారాయణపేట మేజర్ న్యూస్:** ఈ నెల 28న జరిగే లోక్ అదాలత్ విజయవంతం చేయాలని జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ తెలిపారు. న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో జరిగిన కోఆర్డినేషన్ సమావేశంలో జరగబోయే జాతీయ లోక్ అదాలత్ ను ఉద్దేశించి జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ మాట్లాడుతూ సెప్టెంబర్ 28న జాతీయ లోక్ అదాలత్ కార్యక్రమం నిర్వహించబడుననీ న్యాయమూర్తి పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకుంటే కేసులు త్వరగా పరిష్కారమై సత్వర న్యాయం అందుతుందని తెలిపారు. ప్రజలు 28న జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకొని తమ తమ కేసులను రాజ మార్గం ద్వారా , పరిష్కారం పొందేలా చూడమని ఈ సందర్భంగా పోలీస్ అధికారులకు ఆదేశించారు, రాజీమార్గం ద్వారా అధిక సంఖ్యలో సమస్యలను పరిష్కారం చెయ్యాలని, కోర్టులో ఇదివరకు పెండింగ్లో ఉన్న కేసులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆయన పోలీస్ అధికారులకు తెలిపారు. ఈ సందర్భంగా నారాయణపేట జిల్లాలోని మొత్తం 14 పోలీస్ స్టేషన్ పరిధిలో పెండింగ్లో ఉన్న కేసులను అడిగి తెలుసుకున్నారు. వాటిని ఈ లోక్ అదాలత్ లో త్వరగా క్లియర్ చేయాలని ఆదేశించారు. జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్లు నారాయణపేట, మాగనూరు, మద్దూరు, దామరగిద్ద, ఉట్కూర్, కోస్గి, ఎక్సైజ్ నారాయణపేట, ధన్వాడ, మక్తల్, కృష్ణ, ఇతర స్టేషన్ లలో ఈపెట్టి, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు పెండింగ్లో ఉన్నాయని 6490 టార్గెట్ గా ఉన్నాయని తెలిపారు. ఎక్సయిజ్ శాఖలో పెండింగ్ కేసులు ఉన్నాయా క్లియర్ చేయాలన్నారు. అన్ని కేసులను సెప్టెంబర్ 28 లోపు టార్గెట్ గ పూర్తి చెయ్యాలి ఆదేశించారు. ప్రతి ఎఫ్ఐఆర్ ఇంపార్టెంట్ అని జడ్జి తెలిపారు. అన్ క్లైమేడ్ ప్రాపర్టీస్ గురించి ఆరా తీశారు. ఈ సమావేశంలో న్యాయమూర్తులు జి శ్రీనివాస్, మహమ్మద్ ఉమర్, సయ్యద్ జాకియా సుల్తానా, డి ఎస్ పి లింగయ్య, ఆర్. డి. ఓ. మధు మోహన్,పబ్లిక్ ప్రాసిక్యూటర్స్ సురేష్ కుమార్, బాలప్ప, డిఫెన్స్ కౌన్సెల్స్ నాగేశ్వరి, మరియు పోలీస్ అధికారులు కోర్ట్ కానిస్టేబుల్ పాల్గొన్నారు.

## 29 న పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం మరియు "హరితస్వప్నం" పుస్తకావిష్కరణ

**పాలమూరు మేజర్ న్యూస్ :** ఈ నెల 29 న పాలమూరు సాహితి అవార్డు - 23 ప్రదానోత్సవం మరియు "హరితస్వప్నం" పుస్తకావిష్కరణ ఉంటుందని పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పధ్నాలుగు సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నదని తెలిపారు. 2023 సంవత్సరానికి గాను ప్రముఖ కవి డాక్టర్ బాణాల శ్రీనివాసరావు రచించిన "రాత్రి సింఫని" కవితాసంపుటి ఎంపికైనట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మహబూబ్‌నగర్‌జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్ లో సెప్టెంబర్ 29 న ఉదయం పది గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ముఖ్యఅతిథిగా, పుస్తకావిష్కర్తగా హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ మాజీ అధ్యక్షులు ఆచార్య దార్ల వేంకటేశ్వరరావు విచ్చేస్తారని, జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ప్రముఖ విద్యావేత్త కె.లక్ష్మణ్ గౌడ్, పుస్తక పరిచయాన్ని ప్రముఖ యువకవి బోల యాదయ్య చేస్తారన్నారు. అలాగే ప్రముఖ కవి, రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డి రచించిన "హరితస్వప్నం" కవితాసంపుటి పుస్తకావిష్కరణ ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ప్రముఖ న్యాయవాది, కృతి స్వీకర్త బుర్రి వెంకట్రామారెడ్డి హాజరవుతారని, పుస్తక సమీక్షను ప్రముఖ కవి ఒద్దిరాజు ప్రవీణ్ కుమార్ చేస్తారన్నారు. జిల్లాలోని కవులు, రచయితలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

## వ్యవసాయ మార్కెట్ కమిటీ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో పాల్గొన్న శ్రీరంగాపూర్ కాంగ్రెస్ కార్యకర్తలు



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** పెబ్బేరు మండల కేంద్రంలో మంగళవారం మార్కెట్ యార్డ్ నందు నూతన మార్కెట్ కమిటీ సభ్యులు పదవి బాధ్యతలు స్వీకరించడం జరిగింది. వనపర్తి ఎమ్మెల్యే ఆధ్వర్యంలో నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం చేయడం జరిగింది. ముందుగా పెబ్బేరు చౌరస్తాలో వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి కాంగ్రెస్ నాయకులు మరియు కార్యకర్తలు డప్పు వాయిద్యాలతో ఘనంగా స్వాగతం పలకడం జరిగింది. అక్కడి నుండి పెబ్బేర్ మార్కెట్ యార్డ్ వరకు భారీగా ర్యాలీ నిర్వహించి వ్యవసాయ మార్కెట్ యార్డ్ కు చేరుకోవడం జరిగింది. బీరం రాజశేఖర్ రెడ్డి సభ ను ఉద్దేశించి మాట్లాడుతూ నూతన మార్కెట్ కమిటీ ఎన్నికకు సహకరించిన రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి మరియు ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కి ప్రత్యేక ధన్యవాదములు తెలియచేశారు. అదే విధంగా గత ప్రభుత్వాలలో శ్రీరంగాపూర్ మండలానికి ఈ మార్కెట్ కమిటీ విషయంలో అన్యాయం జరిగింది. భవిష్యత్తులో మా మండలానికి తగిన ప్రాధాన్యత కల్పించాలని ఈ వేదిక నుండి ఎంఎల్ఏ ని కోరుతున్నాను. మరియు ఇటీవల జరిగిన అగ్ని ప్రమాద రూపంలో దాదాపు కొన్ని కోట్ల రూపాయల నష్టం వాటిల్లింది. కాబట్టి... ప్రభుత్వ ఆస్తిని ధ్వంసం చేసినటువంటి దోషులకు శిక్ష పడేవిధంగా చూడగలరని ఎమ్మెల్యే ని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపురం మండల నాయకులు బీరం రాజశేఖర్ రెడ్డి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శంకర్ నాయుడు,మండల బీసీ సెల్ అధ్యక్షులు పలుస రాజ గౌడు,మండల యువజన అధ్యక్షులు సురగౌని చిన్న గౌడు, మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కురుమన్న, వెంకటాపూర్ గ్రామ అధ్యక్షులు వెంకటయ్య, ఎన్ విజయ్ కుమార్, మండల మరియు గ్రామాల నాయకులు, ముఖ్య కార్యకర్తలు, ప్రజలు, రైతులు పాల్గొనడం జరిగింది.

## గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరా మెరుగుపరచడానికి ప్రత్యేక శిక్షణ మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ఎం.పి.డి.ఓ కార్యాలయంలో మొదటి దశ గ్రామ మంచి నీటి సహాయకుడు శిక్షణ కార్యక్రమంలో మిషన్ భగీరథ ఈఈ శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాలలో మంచినీటి సరఫరాను మెరుగుపరచడం కోసం ప్రత్యేక శిక్షణ ఇవ్వబడుతున్నట్లు తెలిపారు. మిషన్ భగీరథ మరియు జల జీవన్ మిషన్ గైడ్ లైన్స్ ప్రకారం, గ్రామ పంచాయతీల నుండి ఒక్కరు లేదా ఇద్దరు వ్యక్తులను ఎంపిక చేసి, వారికి శిక్షణ అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ శిక్షణ టీజీఐఆర్డి హైదరాబాద్ లో శిక్షణ పొందిన టి ఓ టి ల ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని, గ్రామ పంచాయితీ సహాయకులకు చేతి పంపుల మరమ్మతు, ఎలక్ట్రికల్ బోర్డు మరియు పంపు సెట్ల మరమ్మతులు, ప్లంబింగ్, పైపులైన్ మరమ్మతులు మరియు ఇంటి నల్ల బిగించిన ఎఫ్ఈవిల ప్రత్యేకతలపై అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. గ్రామీణ ప్రాంతాల్లో మంచినీటి సరఫరాకు సంబంధించిన అవగాహన పెంచడం, పంచాయతీ స్థాయిలో నాణ్యమైన సేవలను అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,గ్రామ పంచాయితీ సహాయకులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికలలో బిజెపి జెండా ఎగురవేస్తాం:బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప



**గండీడ్ మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలలో గెలుపొంది బిజెపి సత్తా చాటుతామని ఓబీసీ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వెన్న ఈశ్వరప్ప అన్నారు. వెన్నచేడ్ గ్రామంలో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై సభ్యత్వ నమోదుకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పరిగి నియోజకవర్గంలో ప్రతి గ్రామంలో భారతీయ జనతా పార్టీలో సభ్యత్వం తీసుకోవడానికి గ్రామాలలో యువత ఉత్సాహంగా సభ్యత్వ నమోదు చేసుకుంటున్నారని గ్రామాలలో భారతీయ జనతా పార్టీ పట్ల ప్రజలలో మంచి స్పందన వస్తుందని అన్నారు. పార్లమెంటు ఎన్నికలను స్ఫూర్తిగా తీసుకొని స్థానిక సంస్థల ఎన్నికలలో మెజార్టీ స్థానాలను గెలుపొందాలని అన్నారు. గ్రామాలలో ప్రతి బూత్ ఏజెంట్లతోపాటు నాయకులు క్రియాశీలంగా పనిచేసి భారతీయ జనతా పార్టీని పటిష్టంగా తయారు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## జోగులాంబ దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్సవాలకు డిజిపి కి అందిన ఆహ్వానం




**అలంపూర్ మేజర్‌న్యూస్:** తెలంగాణ రాష్ట్రంలో ఏకైక శక్తిపీఠమైన అలంపురం జోగులాంబ బాల బ్రహ్మేశ్వర స్వామి వారి ఆలయంలో అక్టోబర్ 3వ తేదీ నుండి 12వ తేదీ వరకు జరిగే దేవి శరన్నవరాత్రి బ్రహ్మోత్స వాలకు ఆహ్వానిస్తూ మంగళవారం డీజీపీ కార్యాలయంలో డిజిపి జితేందర్ కు దేవస్థానం తరపున ఆహ్వానం అందింది ఈ మేరకు ఆలయ ఈవో పురేందర్ కుమార్, ఆలయ ప్రధాన అర్చకుడు బ్రహ్మశ్రీ దిండిగల్ ఆనంద్ శర్మ డిజిపిని మరియు అడిషనల్ డీజీపీ మహేష్ భగవత్, ఐజీ ఎం. రమేష్ ని కలిసి బ్రహ్మోత్సవాల ఆహ్వాన పత్రికను అందజేశారు. అదేవిధంగా దేవస్థానం ప్రసాదం తో పాటుగా అమ్మవారి శేష వస్త్రాలను అందజేసి వేద ఆశీర్వచనం చేశారు.

## స్వచ్ఛత హి సేవ స్వచ్ఛ భారంపై అవగాహనా



**వీపనగండ్ల. మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భద్యత అని ఎంపిడిఓ శ్రీనివా సరావు అన్నారు. సోమవారం మండ లంలోని నగార్లబ ండతండా. సంగిన ేనిపల్లి గ్రామాలలో స్వచ్ఛత హి సేవ స్వచ్ఛబారం. స్వచ్ఛ సంస్కారం పట్ల అవగాహనా కల్పించడం జరిగింది. గ్రామాలలో మురుగునీటి నిల్వలను తొలగించడం ద్వారా దోమల నియంత్రణ సాధ్యపడుతుందని అన్నారు.

## మద్యం దుకాణం మార్చాలని ధర్నా




**అమరచింత, మేజర్ న్యూస్:** అమరచింత మున్సిపాలిటీ లో ఉన్న మద్యం దుకాణాన్ని మార్చాలని డిమాండ్ చేస్తూ కెవిపిఎస్ ఆధ్వర్యంలో సోమవారం అమరచింత తహసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు శ్యాంసుందర్ మాట్లాడుతూ అమరచింత పట్టణ సమీపంలో ఉన్న మద్యం దుకాణం వల్ల ప్రజలకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నావని ఆందోళన చెందారు. అమరచింత, ఆత్మకూరు వెళ్లే ప్రధాన రహదారి రోడ్డు ప్రక్కననే మద్యం షాపు ఏర్పాటు చేయడం వాహనదారులకు అనేక విధాలుగా ఆటంకం కలుగుతూ ప్రమాదాలకు గురవుతున్న సంఘటనలు కూడా ఉన్నావని ఆయన తెలిపారు. సంబంధిత అధికారులు స్పందించి పట్టణ సమీపంలో ఉన్న మద్యం షాపును ఆ ప్రాంతం నుంచి తరలించి పట్టణానికి దూరంగా ఉండేటట్లు ఏర్పాటు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. అనంతరం తహసిల్దార్ బి. రమేష్ రెడ్డికి వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎస్. అజయ్, కెవిపిఎస్ నాయకులు విజయ్, అరుణ్, నేపోల్, వినోద్, మహమూద్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక దూరాచారాలను రూపుమాపాలి




**మహబూబ్ నగర్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వ ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళ డిగ్రీ మరియ పీజి కళాశాల అటాన మస్ ఎన్ ఎస్ ఎస్ దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. వాలెంటర్లు వ్యాసరచన పోటీ ఉపన్యాస పోటీలు నిర్వహంచారు. ఈ కార్యక్రమంలో వైస్' ప్రిన్సిపాల్స్ డా: పద్మ అనురాధ , అమీన ముంతాజ్ ,జహీనా మాట్లడుతూ ,ఎన్ ఎస్ ఎస్ సేవలను కొనియాడారు. సామాజిక దురాచారాలు ఖండించాలిని పిలుపు నిచార్చరు. కళాశాల ఆవరన లొ పరిశుభ్రత పాటించాలని అన్నారు. "స్వచ్ఛత హై సేవా కార్యక్రమంలో సమజానికి సేవలు అందిచాలన్నారు. ఉపన్యాస, వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థినిలను వైస్ ప్రిన్సిపాల్ డా.పద్మ అనురాధ , అమీన ముంతాజ్ జహాన్, ఉషలక్ష్మి , కిషోర్ లు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమం లో ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ ఈ. శ్రీనివాసులు , ఇమ్మానుయేల్ , అధ్యాపకులు, వలెంటీర్లు, విద్యార్థినిలు పాల్గొ న్నారు.

# పెట్రోల్ డీజిల్ బంకులో అందుబాటులో ఉంచండి

### - లేని పక్షంలో పెట్రోల్ బంకు దగ్గర ధర్నా చేపడతాం



**చిన్నచింతకుంట మేజర్ న్యూస్** మండల కేంద్రంలో వెలసిన ఇండియన్ పెట్రోల్ బంకు లో ఎప్పుడు వెళ్లిన పెట్రోల్ లేదని నో స్టాక్ బోర్డు పెడతారు బంకు యజమానులారా ఆలోచించండి మండల కేంద్రమైన పెట్రోల్ డీజిల్ దొరుకు తుందనీచాలా ప్రాంతాలవారు ఇక్కడ వచ్చి చూస్తే లేదు అనే మాట వారు అంటున్నారు ఎన్ని ఇబ్బందులు పడుతున్నారు గ్రామంలో. స్థానికులైన మాకు తెలుసు మీ సమస్య ఏమైనా ఉంటే త్వరగా మాట్లాడి పెట్రోల్ డీజిల్ బంకులో ఎప్పటికీ నో స్టాక్ బోర్డు పెట్టకుండా అందుబాటులో ఉండే విధంగా ఏర్పాటు చేయగలరని లేని పక్షాన ఎవరికైనా అప్ప చెప్పగలరు మండల హెడ్ క్వార్టర్ లో ప్రజలను చాలా ఇబ్బంది పెడుతున్న. మీరు పేరుకు మాత్రమే పెట్రోల్ బంక్ కానీ నెలలో 10 రోజులు. పెట్రోల్ పెట్టడం లేదు. ఎందుకు మీ చేత కానీ పక్షానఎవరికైనా పెట్రోల్ డీజిల్ అందుబాటులో పెట్టే వారికి అప్పజెప్పగలరని తెలియజేయుచున్నాము త్వరగా పరిష్కారం చేయని పక్షాన అన్ని బైకులతో ట్రాక్టర్ల తో పెట్రోల్ బంకు దగ్గర ఆపి. ధర్నా చేపట్టగలము. త్వరగా నిర్ణయం. తీసుకొని పెట్రోల్ బంకులో డీజిల్ పెట్రోల్ ఏర్పాటు చేయాలని మండల మాజి కో ఆప్షన్ సభ్యులు జి జి పాల్ మండలంలోని అన్ని గ్రామాల ప్రజలు కోరుతున్నారు

## విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలి: షి టీమ్ పోలీసులు




**మద్దూరు మేజర్ న్యూస్ :** మహిళలు, విద్యార్థులు అపరిచిత వ్యక్తుల పట్ల అప్రమత్తంగా ఉండాలని షీ టీం పోలీసులు తెలిపారు. అపరిచిత వ్యక్తుల పట్ల ఎలాంటి ఇబ్బందులు ఏర్పడిన టి సేఫ్ యాప్ ద్వారా ఫిర్యాదు చేయొచ్చని షీ టీం పోలీసులు బాలరాజు, చెన్నయ్య తెలిపారు. మంగళవారం రోజు మద్దూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు పలు సామాజిక అంశాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. మహిళలు, బాలికలు ఎక్కువగా తెలిసిన వారితోనే వేధింపులకు గురవుతున్నారని అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని, ధైర్యంగా ఉండి షి టీమ్ పోలీసులకు సెల్ %చీశీ% 8712670398 కి లేదా డయల్ 100 కి సమాచారం ఇవ్వాలని ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచి ఆకతాయిల ఆట కట్టించి సమస్యను పరిష్కరించడం జరుగుతుందని పోలీసులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు విద్యార్థులు షీ టీం పోలీసులు బాలరాజు, సమీనా, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాల పట్ల అవగాహన కలిగి ఉండాలి : రంగారెడ్డి గూడ పాఠశాల"లో "సురక్ష పోలీసు కళాబృందం'



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** రాజాపూర్ పోలీసు స్టేషన్ పరిధిలోని రంగారెడ్డి గూడ గ్రామంలో గల "జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల"లో "సురక్ష పోలీసు కళాబృందం", "మానవ అక్రమ రవాణా నిరోధక విభాగం మరియు "షీ టీం వారు సంయుక్తంగా మంగళవారం సామాజిక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాలబాలికలు చదువుపై దృష్టి పెట్టి క్రమశిక్షణతో కృషి చేయడం వలన ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని పోలీసు కళా బృందం సభ్యులు పాటలు, మాటలతో విద్యార్థులకు వివరించారు. సైబర్ నేరాల పట్ల అవగాహన కల్పించారు. ఇంటర్నెట్లో ఓటీపీ నంబర్ గానీ బ్యాంక్ కార్డ్స్ నంబర్ గానీ ఎవరికీ పంపవద్దని, ఒకవేళ ఎవరైనా సైబర్ నేరానికి గురైనట్లయితే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నంబర్ 1930 కి లేదా మహబూబ్ నగర్ జిల్లా పోలీసు కంట్రోల్ రూమ్ నంబర్ 8712659360 కి లేదా సంబంధిత పోలీసు స్టేషన్ కు కాల్ చేసి పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. మన జిల్లా ప్రజలు ముఖ్యంగా యువత, బాలబాలికలు గొప్పగా ఎదగాలన్న జిల్లా ఎస్.పి. డి.జానకి సందేశాన్ని పోలీసులు ప్రజలకు వినిపించారు. కార్యక్రమంలో రాజాపూర్ పోలీస్ స్టేషన్ నుండి హెడ్ కానిస్టేబుల్ ఆనంద్ తో పాటు వారి సిబ్బంది, పోలీసు కళా బృందం సభ్యులు డి.రాములు, బి.జగదీష్, కె.శ్రీనివాస్, శివరాములు, షీ టీం సభ్యుడు రఘువరణ్, ఏ.హెచ్.టి.యు సభ్యుడు వరప్రసాద్, పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రఘునందన్ తో పాటు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## 86చైల్డ్ ఫోర్నోగ్రఫీ అంశంపై మద్రాస్ హైకోర్టు సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును స్వాగతిస్తున్నాం

### - రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్



**వనపర్తి టౌన్, మేజర్ న్యూస్ :** రూరల్ డెవలప్మెంట్ సొసైటీ అధ్యక్షురాలు చిన్నమ్మ థామస్ చైల్డ్ పోర్నోగ్రఫీ అంశంపై గతంలో మద్రాస్ హైకోర్టు ఇచ్చిన తీర్పును తప్పుపడుతూ సుప్రీంకోర్టు తీర్పును స్వాగతించామన్నారు. ఈ కేసును పరిశీలించిన సుప్రీంకోర్టు పిల్లలకి సంబంధించిన ఏదైనా పోర్న్ వీడియోలను మొబైల్ ఫోన్లో డౌన్లోడ్ చేసి స్టోర్ చేసిన వ్యక్తికి రూ.5 వేలకు తక్కువ కాకుండా జరిమానా విధిస్తారన్నారు. అతనే మళ్లీ తప్పు చేస్తే రూ.10 వేలకు తక్కువ కాకుండా పెనాల్టీ చెల్లించాల్సి ఉంటుందని, వీడియోలను ఎవరికైనా షేర్ చేయడం గాని, డౌన్లోడ్ చేసినట్టు గాని తేలితే జరిమానాతో పాటు మూడు నుంచి ఐదేండ్ల జైలు శిక్ష , వీడియోలతో బిజినెస్ చేయడానికి ప్రయత్నిస్తే ఏడేండ్ల జైలు శిక్ష, జరిమానా చెల్లించాల్సి ఉంటదని చిన్నమ్మ థామస్ సుప్రీంకోర్టు తీర్పును వివరించారు. రూరల్ డెవలప్మెంట్ సొసైటీ మరియు కైలాస్ సత్యార్థి చిల్డ్రన్స్ ఫౌండేషన్, జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్, యక్సెస్ టు జస్టిస్ ఫర్ చిల్డ్రన్స్ సంస్థలు బాలల హక్కుల కోసం, బాల కార్మిక వ్యవస్థకు, బాల్యవివాహాలు, అక్రమ రవాణా, పిల్లలపై లైంగిక వేధింపులకు వ్యతిరేక పోరాటం చేస్తున్నామని అన్నారు. జనవరి 11-2024 మద్రాస్ హైకోర్టు వెలువరించిన తీర్పు. చైల్డ్ పోర్నోగ్రఫీ వీడియోలను డౌన్ లోడ్ చేసుకున్నాడనే ఆరోపణలపై 28 ఏండ్ల యువకుడిని మద్రాస్ పోలీసులు అరెస్టు చేసి పోక్సో చట్టం కింద ఎఫ్ఐఆర్ నమోదు చేసి కోర్టులో ప్రవేశ పెట్టారన్నారు . ఆ యువకుడు మద్రాసు హైకోర్టును ఆశ్రయించాడన్నారు. పోక్సో, ఐటీ చట్టాల ప్రకారం యువకుడు కేవలం వీడియోలు చూశాడు కాని ఇతరులకు పంపలేదు కావున మద్రాస్ హైకోర్టు జడ్జి జస్టిస్ ఎన్. ఆనంద్ వెంకటేశ్ చైల్డ్ పోర్నోగ్రఫీని చూడటం తప్పేమీ కాదని జనవరి-11-2024 హైకోర్టు తీర్పు చెప్పిందన్నారు. ఈ తీర్పును సవాలు చేస్తూ పిల్లల హక్కుల కోసం పోరాడే జస్ట్ రైట్స్ ఫర్ చిల్డ్రన్స్ అలైన్స్ అనే సంస్థ సుప్రీంకోర్టును ఆశ్రయించిందన్నారు.

## తడి, పొడి చెత్తను వేరు చేసి ఇవ్వాలి.. : అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్




**రాజాపూర్, మేజర్ న్యూస్ :** తడి, పొడి చెత్తను వేరు చేసి ఇళ్ల దగ్గరే గ్రామపంచాయతీ ట్రాక్టర్ కు అందజేయాలని... చెత్తను బయట పడవేస్తే జరిమానా విధించడం తప్పదని జిల్లా అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ అన్నారు. మంగళవారం రాజాపూర్ మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్లాస్టిక్ వ్యర్తాల నుండి వివిధ రకాల వస్తువులు తయారు చేసే విధానం మహిళా సమాఖ్య సభ్యులకు సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. తడి, పొడి చెత్తపై ఆయన ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి ఇంట్లో రెండు రకాల చెత్తను తప్పనిసరిగా వేరు చేస్తేనే దాన్ని మళ్లీ ఉపయోగంలోకి తెచ్చేందుకు అవకాశం ఉంటుందన్నారు. చెత్తను డ్రైనేజీ, మోరీ, బహిరంగ ప్రదేశాల్లో పడేయడం వల్ల దోమలు పెరిగి ప్రజలు రోగాలబారిన పడతారని అన్నారు. చెత్తను బయట పడవేసే వారికి జరిమానా విధిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ మచ్చేందర్, ఎంపీవో వెంకట్రాములు, పంచాయతీ కార్యదర్శి జ్ఞానేశ్వర్, అంగన్వాడీ సూపర్ వైజర్, ఏపీఎం , అంగన్వాడీ టీచర్లు, వివోఏలు, గ్రామ పంచాయతీ సిబ్బంది, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### - భాజపా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి .కొండయ్య



**మాగనూరు మేజర్ న్యూస్ :** స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు కొండయ్య పిలుపునిచ్చారు. రాష్ట్ర భారతీయ జనతా పార్టీ పిలుపు మేరకు మంగళవారం మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో 62, 63పీఎస్‌లలో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేపట్టిన అభివృద్ధి అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు ఇంటింటికి చేరే విధంగా ప్రతి ఒక్కరు కార్యకర్తలు కంకణ బదులై కృషి చేయాలన్నారు. దేశం కోసం ధర్మం కోసం బిజెపిలో చేరాలని పిలుపునిచ్చారు. స్థానిక ఎన్నికల్లో సర్పంచ్ ,ఎంపీటీసీ, వార్డుసభ్యులు గెలిపే లక్ష్యంగా ప్రతి బూతి స్థాయిలో సభ్యత్వం చేసే బాధ్యత బూత్ అధ్యక్షులు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు జి. నారాయణ, బిజెపి సీనియర్ నాయకులు జలంధర్ రెడ్డి, కొత్తపల్లి మాజీ సర్పంచ్ తిమ్మప్ప ,అంజప్ప గౌడ్, లోకపల్లి హనుమంతు, బూత్ కమిటీ అధ్యక్షులు సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ



**మహబూబ్‌నగర్ మేజర్‌న్యూస్:** జిల్లాలో ఇటీవల పదోన్నతి పొందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని జిల్లా విద్యాశాఖ అనుమతితో తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం మహబూబ్నగర్ జిల్లా వారు మంగళవారం ఆర్ వి ఎం భవనంలో నిర్వహించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో నూతన పాఠ్యపుస్తకాలు ,తరగతి గదిలో ఎలా బోధన చేయాలి అలాగే బోధన చేస్తున్నప్పుడు విద్యా ప్రమాణాలను దృష్టిలో ఉంచుకొని అభ్యసన ఫలితాలు ఎలా సాధించాలి అనే విషయాలను విపులంగా చర్చించారు. నిర్మాణాత్మక మూల్యాంకనం సమగ్ర మూల్యాంకనంతోపాటు అభ్యసన అభివృద్ధి కార్యక్రమంపై సమగ్రమైన శిక్షణనిచ్చారు. ఈ కార్యక్రమానికి పదోన్నతి పొందిన 33 మంది సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కమ్యూనిటీ మొబిలైజింగ్ అధికారి శ్రీ బాలు యాదవ్, జిల్లా అకాడమిక్ మానిటరింగ్ అధికారి దుంకుడు శ్రీనివాస్, సాంఘిక శాస్త్ర ఫోరం జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్, ప్రధాన కార్యదర్శి విష్ణువర్ధన్ గౌడ్, రాష్ట్ర అధ్యక్షులు రథంగాపాణి రెడ్డి, మోహన్ రెడ్డి, కార్యవర్గ సభ్యులైన పాండు రంగ, బూరాన్, నాగరాజు, శివరాజు సుజాత, వెంకటయ్య పాల్గొన్నారు.

## ధరణి పోర్టల్లో పెండింగ్ దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి - జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్



**నాగర్కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** ధరణి పోర్టల్లో పెండింగ్లో ఉన్న అన్ని రకాల దరఖాస్తలను ఈనెల 30 వరకు పరిష్కరించాలని ఈ విషయంలో తాహసిల్దార్లు త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ధరణి పోర్టల్లో భూములకు సంబంధించిన దరఖాస్తులు, పెండింగ్ మ్యూటేషన్లు, ఆధార్ సీడ్లింగ్, సక్సేషన్, ప్రొహిబిటరీ ప్రాపర్టీ తదితర అన్ని రకాల దరఖాస్తులను త్వరితిగతిన పరిష్కరించేలా ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆర్డీవోలు ఎమ్మార్వోలను కలెక్టర్ ఆదేశించారు. ముఖ్యంగా సీఎం ప్రజావాణి, ప్రజావాణి కోర్టు కేసులు అంశాలపై వచ్చే దరఖాస్తులను పరిష్కరించాలని ఆదేశించారు. అలాగే స్పెషల్ ట్రిబ్యునల్కు సంబంధించిన అంశాలు, కోర్టు కేసుల విషయంలో ప్రొసీజర్ (పద్ధతి) ప్రకారం వీటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని తెలిపారు. ధరణిలో ఎలాంటి సమస్యలు లేకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. జిల్లా వ్యాప్తంగా ధరణి పోర్టల్లో పెండింగ్లో ఉన్న దరఖాస్తలను త్వరితగతిన చెయ్యాలని కలెక్టర్ వివరించారు. రెవిన్యూకు సంబంధించిన అంశాలపై దృష్టి పెట్టాలని సూచించారు. షాదీ ముబారక్ కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీలు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ప్రతిరోజు రెవెన్యూ ధరణి సమస్యలపై ఉదయం 10:30 గంటలకు సమగ్ర సమాచారాన్ని వెల్లడించాలని ఆదేశించారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన ప్రగతి గురించి రోజువారీగా పరిశీలన జరపాలని ఆర్డీఓలకు సూచించారు. ఈ సమావేశంలో ఆర్డీవోలు సురేష్, శీను, మాధవి, నాగరాజు, కలెక్టరేట్ సూపరిండెంట్లు చంద్రశేఖర్, యూసుఫ్ అలీ, మునూరుద్దీన్ తాహసిల్దార్లు పాల్గొన్నారు.

# విద్యార్థినులతో కలిసి భోజనం చేసిన కలెక్టర్ శిక్త పట్నాయక్





**దామరగిద్ద మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ విద్యార్థినులతో కలిసి భోజనం చేశారు. అనుకోని అతిథిగా వచ్చి తమతో పాటు కింద కూర్చుని జిల్లా కలెక్టర్ భోజనం చేయడంతో ఆ విద్యార్థినుల ఆనందానికి అవధులు లేకుండా పోయాయి మండల కేంద్రంలోని కస్తూర్బా విద్యాలయాన్ని మంగళవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. కలెక్టర్ తనిఖీ కి వెళ్లిన సమయంలో అక్కడ విద్యార్థులు మధ్యాహ్న భోజనానికి సిద్ధం కావడంతో మెనూ ప్రకారం అల్పాహారం, మధ్యాహ్న భోజనం ఇస్తున్నారా? లేదా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్న కలెక్టర్ మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించెందుకు ఆ విద్యార్థులతో పాటు కింద కూర్చొని వారితో ముచ్చటిస్తూ భోజనం చేశారు. భోజనం బాగుందని, రోజూ ఇలాగే మెనూ ప్రకారం నాణ్యతతో కూడిన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని ఎస్ఓకు సూచించారు. అంతకుముందు కలెక్టర్ ఆ విద్యాలయంలో పలు తరగతి గదులకు వెళ్లి విద్యార్థులతో మాట్లాడి వసతి, సౌకర్యాల గురించి అడిగి తెలుసుకున్నారు. చదువు ఎలా సాగుతోందని విద్యార్థులను అడిగారు. విద్యాలయంలో జరుగుతున్న పదో తరగతి, ఇంటర్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థుల మినీ గ్రాండ్ టెస్ట్ ను ఆమె పర్యవేక్షించారు. పై అంతస్తులోని డార్మెంటరీ గదిని పరిశీలించారు. కాగా విద్యాలయంలో డ్రైనేజీ సమస్య ఉందని, బోరు మరమ్మతు చేయించాలని, వంటగది పక్కనే ఉన్న ఖాళీ స్థలంలో షెడ్డును నిర్మిస్తే విద్యార్థినిలు అల్పాహారం, భోజనం చేసేందుకు అనువుగా ఉంటుందని ఆ విద్యాలయ ఎస్ఓ కలెక్టర్ ను కోరారు. స్పందించిన కలెక్టర్ డైనింగ్ హాల్ లేదా అని ప్రశ్నించగా, విద్యాలయంలో పాఠశాల తో పాటు, కళాశాల కూడా కొనసాగుతుండడంతో గదుల కొరత ఉందని, డైనింగ్ హాల్ ను కూడా తరగతి గదులకు వినియోగిస్తున్నట్లు ఎస్ ఓ కలెక్టర్ కు తెలిపారు. అయితే విద్యాలయంలో అత్యంత ప్రాధాన్యత ఉన్న పనులను అందుబాటులో ఉన్న నిధులతో చేయించాలని, అవసరమైన ప్రతిపాదనలను సిద్ధం చేసి తనకు పంపించాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ జయరాములు, ఎంపీడీవో సాయి లక్ష్మి, ఎంపీఓ ఉదయ్ శంకర్, కస్తూర్బా విద్యాలయ ఎస్ ఓ పాల్గొన్నారు.

# ఆస్పత్రిలో సిబ్బంది సమయపాలన పాటించాలి

### - ఆకస్మికంగా ఆసుపత్రి తనిఖీ చేసిన ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి



**మక్తల్ మేజర్ న్యూస్ :** పట్టణ కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని మంగళవారం స్థానిక శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సిబ్బందిని ఆసుపత్రిలో జరుగుతున్న ప్రసవాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఒక్కో నెలలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయి, ఎంత మంది గర్భిణీలను ప్రసవాల కొరకు జిల్లా ఆసుపత్రికి పంపిస్తున్నారని తెలుసుకున్నారు. ఉద్యోగులకు సమయానికి ఆసుపత్రిలో ఉంటున్నారా, 24 గంటలు ప్రజలకు సేవలను అందిస్తున్నారా అని తెలుసుకున్నారు. సమయానికి ఆసుపత్రికి రాని ఉద్యోగులపై చర్యలు తప్పవని హెచ్చరించారు. ఉద్యోగుల హాజరును పరిశీలించారు. ఒక ఉద్యోగి పనివేళలు ముగిసినా ఇంకో ఉద్యోగి వచ్చి విధుల్లో చేరేవరకు విధులోంచి వెళ్లొద్దని సూచించారు. స్థానిక ఎమ్మెల్యేగా ఆసుపత్రి అభివృద్ధికి నావంతు కృషి తప్పకుండా ఉంటుందని అన్నారు. పని చేస్తున్న ఉద్యోగులకు ఎలాంటి సమస్యలు ఉన్నా తన దృష్టికి తీసుకురావాలని, రోగులకు చికిత్స అందించడంలో ఎలాంటి జ్యాపం జరగకూడదని సూచించారు. ఆసుపత్రికి ఇంకా కావాల్సిన పరికరాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి, ఆస్పత్రిసిబ్బంది,ముఖ్య నాయకులు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు యువత భాగస్వామ్యం అవసరం

### -జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి డా. స్వరాజ్య లక్ష్మి



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** పొగాకు ఉత్పత్తుల నియంత్రణకు యువత భాగస్వామ్యం ఎంతో అవసరమని జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ స్వరాజ్యలక్ష్మి అన్నారు. నాగనుల్ కస్తూరిబా పాఠశాల నందు జాతీయ పొగాకు నియంత్రణ కార్యక్రమం లో భాగంగా నేషనల్ టొబాకో యూత్ ఫ్రీ క్యాంపెయిన్ కార్యక్రమమును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డా స్వరాజ్య లక్ష్మి మాట్లాడుతూ ఈ కార్యక్రమం ఈరోజు నుండి 60 రోజులపాటు అనగా 23 వ తేదీ నవంబర్ వరకు జరుగుతుందన్నారు. ముఖ్యంగా ఈ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో యువతను భాగస్వామ్యం చేస్తూ పొగాకు ఉత్పత్తుల నియంత్రణ గురించి అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. మరియు పొగాకు రహిత విద్యాలయాలను (%ూఖీజు×%) తయారు చేయడం, అలాగే పొగాకు రహిత గ్రామాల తయారీకి కృషి చేయడం మరియు సిగరెట్ మరియు ఇతర పొగాకు ఉత్పత్తుల చట్టం-2003(%జూూూ% -2003) పైన అవగాహన కల్పించి పొగాకు ఉత్పత్తులను నియంత్రించడం మొదలైన కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో %ణఎ ణవీనూ% డాక్టర్ వెంకట దాస్, ప్రోగ్రాం అధికారి డాక్టర్ కృష్ణమోహన్, జిల్లా ఇమ్యునైజేషన్ అధికారి డాక్టర్ రవికుమార్, %ణూూ% రేణయ్య, వైద్యాధికారి నారాయణస్వామి, సూపర్వైజర్స్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశాలు, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శోభారాణి, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ఇదేం మున్సిపాలిటీ...



**కోస్గి మేజర్‌న్యూస్:** కోస్గి పట్టణం లోని అక్రమంగా నిర్మాణాలు కొనసాగుతున్న మున్సిపల్ అధికారులు పట్టించుకోవడం లేదని బిఆర్ఎస్ నాయకులు, మాజీ వార్డు సభ్యులు వెంకట్ నర్సింలు ఆరోపించారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయానికి వెళ్లిన సందర్భంలో అధికారులు విధులకు రాలేదని అన్నారు. పట్టణంలో అనుమతులు లేకుండా అక్రమ నిర్మాణం చేపడుతున్నారని కమిషనర్‌కు ఫిర్యాదు చేస్తే అట్టి విషయంపై వివరణ ఇవ్వకుండా తప్పించుకుంటున్నారని అన్నారు. మున్సిపల్ అధికారులంతా విధి నిర్వహణలో లేకుండా అక్రమ నిర్మాణదారులకు అండగా నిలవడం బాధాకరమని అన్నారు. కోస్గి పట్టణ ప్రజల తరఫున బిఆర్ఎస్ పార్టీ తరుపున డిమాండ్ చేస్తున్నట్లు ఆయన తెలిపారు. అధికారులు స్పందించకుంటే పట్టణ ప్రజల మద్దతుతో తదుపరి కార్యాచరణకు సిద్ధమన్నారు. పట్టణ అభివృద్ధిపై అధికారులు చిత్తశుద్ధి కలిగి ఉండాలని అన్నారు.. మున్సిపల్ కమిషనర్ ప్రజలకు అందుబాటులో వుండడని, కార్యాలయం ఎప్పుడు మూసి ఉంటుందని ,ప్రజలు బాధలు ఎవరికి చెప్పుకోవలో అర్థం కాని పరిస్థితి మున్సిపల్ కార్యాలయంలో ఉందని అన్నారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన
విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటీదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757